NIZAMABAD EDITION

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జ్‌లు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967

నిజామాబాద్ బుధవారం 29 జూలై 2026 సంపుటి : 16 సంచిక : 177 పేజీలు : 8 వెల : 1/- RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం, ఆషాఢ మాసం, గ్రీష్మ ఋతువు, దక్షిణాయణం సూర్యోదయం: 5:38 । సూర్యాస్తమయం: 6:29 చంద్రోదయం: 5:41 । చంద్రాస్తమయం: 5:07 తిథి: శుద్ధ చతుర్దశి సా. 5:34 వరకు, తదుపరి పౌర్ణమి నక్షత్రం: పూర్వాషాఢ మ. 1:25 వరకు, తదుపరి ఉత్తరాషాఢ యోగం: విష్కంభం రా. 12:53 వరకు, తదుపరి ప్రీతి కరణం: వణిజ సా. 5:34 వరకు, తదుపరి భద్ర

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# దంచికొట్టిన వాన

- నగరంలో భారీగా ట్రాఫిక్ జామ్
- లోతట్టు ప్రాంతాలు జలమయం
- చెరువులను తలపించిన రోడ్లు
- కిలోమీటర్ దూరానికి గంట సమయం
- గంటల తరబడి రోడ్లపైనే వాహనదారులు



ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం భాగ్యనగరాన్ని ముంచెత్తింది. మంగళవారం సాయంత్రం కురిసిన వర్షానికి రోడ్లు చెరువులయ్యా యి. ఎక్కడ చూసినా వరదనీరు వెల్లువెత్తింది. ఆఫీసులనుంచి ఇళ్లకు బయలుదేరే సమయం కావడంతో ప్రధాన రహదారులపై వాహనాలు బారులు తీరాయి. కుండపోత వర్షానికి కాలనీల్లో రోడ్లపై వర్షపు నీరు నిలిచిపోయింది. రాజేంద్రనగర్‌లో ప్రారంభమైన వర్షం క్రమంగా నగరమంతా విస్తరించింది.

జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిల్మ్‌నగర్, ఖైరతాబాద్, లక్డీకాపూ ల్, నాంపల్లి, కోఠి, బేగంపేట్, సికింద్రాబాద్, మ ణికొండ, గచ్చిబౌలి, మాదాపూర్,హైటెక్‌సిటీ, కొం పల్లి, ఓల్డ్‌సిటీ, అంబర్‌పేట, కాచిగూడ మలక్‌పేట్, దిల్‌సుఖ్‌నగర్, చైతన్య పురి, కొత్తపేట, ఎల్బీనగర్, వనస్థలిపురం, హయత్‌నగర్ తదితరప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. పలుచోట్ల డ్రైనేజీలు పొంగి పొర్లాయి. ముషీరాబాద్‌లో అత్యధికంగా 31 మిల్లీమీటర్ల వర్షం కురిసినట్లు వాతావరణశాఖ తెలిపింది. వర్షంతో పాటు ఈదురుగాలులు కూడా వీచడంతో పలుప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. చెట్ల కొమ్మలు విరిగి రోడ్లపై పడడంతో రాకపోకలకు ఆటంకమేర్పడింది. ట్రాఫిక్ సమస్యతో చాలామంది మెట్రోను ఆశ్రయించగా మెట్రోరైళ్లు, స్టేషన్లు ప్రయాణికులతో కిటకిటలాడాయి.

**నీటమునిగిన కాలనీలుడ**

మహానగరాన్ని భారీ వర్షం కుదిపేసింది. సాయంత్రం నుంచి రాత్రి దాకా కురిసిన భారీ వర్షంతో కాలనీలన్నీ నీట మునిగాయి. రోడ్లన్నీ నదులను తలపించాయి. లోతట్టు ప్రాంతాలన్నీ జలమయయ్యాయి. నాలాలు, మ్యాన్‌హోళ్లు ఉప్పొంగి మురుగు ఏరులై పారింది. పలు ప్రాంతాల్లో రోడ్లన్నీ జలమయమయ్యాయి. ముషీరాబాద్, షేక్‌పేట, తిరుమలగిరి, ఖైరతాబాద్, బాలానగర్, శేరిలింగంపల్లి, అమీర్‌పేట, కూకట్‌పల్లి ప్రాంతాల్లో అత్యధిక వర్షపాతం నమోదైంది. లోతట్టు ప్రాంతాల్లోని కాలనీలు నదులను తలపించాయి.

**ఎటుచూసినా ట్రాఫిక్ జామే..**

సాయంత్రం హఠాత్తుగా కుండపోత వర్షం కురియడంతో ఇళ్లకు వెళ్లడానికి ఆఫీసుల నుంచి బయటకువచ్చిన ఉద్యోగులు, ఇతర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పలుచోట్ల వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోవడంతో ట్రాఫిక్ జామ్‌లతో ప్రధానకూడళ్లన్నీ నిండిపోయాయి. కార్లు, ద్విచక్రవాహనాలు, ఆటోలు, ఆర్టీసీ బస్సులు ట్రాఫిక్‌లో చిక్కుకుని నత్తనడకన కదలడంతో ఉద్యోగులు, ప్రయాణికులు గంటలతరబడి రోడ్లపైనే ఉన్నారు. మాదాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం ప్రాంతాల్లో కిలోమీటర్ దూరం ముందుకుసాగడానికి సుమారు పదిహేను నుంచి ఇరవై నిముషాల సమయం పట్టిందని వాహనదారులు చెప్పారు. చాదర్‌ఘాట్ నుంచి మలక్‌పేట రైల్వే అండర్‌పాస్ వరకు నీరు నిలిచిపోవడంతో ట్రాఫిక్ పూర్తిగా స్తంభించింది. ఎస్‌ఆర్‌నగర్ ఆర్‌యూబీ వద్ద నీళ్లు నిలిచిపోవడంతో వాహనాలు చాలా నెమ్మదిగా ముందుకు కదిలాయి. హైదర్‌గూడ పీవీఎన్‌ఆర్ ఎక్స్‌ప్రెస్ హైవే ఫ్లైఓవర్‌కింద కొన్ని పిల్లర్ల వద్ద వర్షపు నీరు నిలిచిపోవడంతో ఆ మార్గమంతా ట్రాఫిక్ జామ్ అయింది. కోఠిలో రహదారులపై నీరు చేరి ట్రాఫిక్ జామ్ అవడంతో ట్రాఫిక్‌లో అంబులెన్స్ చిక్కుకుంది.

## ఉపసర్పంచులు, వార్డు సభ్యుల హక్కుల కోసం

# రాష్ట్రవ్యాప్త పోరాటానికి సిద్ధం

- డిమాండ్లపై కామారెడ్డి జాయింట్ కలెక్టర్ విక్టర్‌కు వినతిపత్రం
- గౌరవ వేతనాలు, శిలాఫలకాలపై పేర్లు, సెక్షన్ 38 అమలు చేయాలని విజ్ఞప్తి

**కామారెడ్డి ప్రతినిధి జూలై 28 ప్రజా జ్యోతి**

రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఉపసర్పంచులు, వార్డు సభ్యుల సమస్యల పరిష్కారం కోసం కామారెడ్డి జిల్లా ఉపసర్పంచులు, వార్డు సభ్యుల ప్రతినిధులు జిల్లా జాయింట్ కలెక్టర్ విక్టర్ గారిని కలిసి వినతిపత్రం సమర్పించారు. గ్రామ పాలనలో కీలక పాత్ర పోషిస్తున్న ఉపసర్పంచులు, వార్డు సభ్యులకు తగిన గుర్తింపు, గౌరవం కల్పించాలని వారు కోరారు. ఈ సందర్భంగా - మిగతా2లో



# ఎస్ఐఆర్ ప్రక్రియ 100 శాతం పూర్తి

**కామారెడ్డి ప్రతినిధి జూలై 28 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం రాఘవపూర్ గ్రామంలో ఎస్ఐఆర్ (ఎస్ ఐ ఆర్) ప్రక్రియను 100 శాతం పూర్తి చేసినట్లు గ్రామ సర్పంచ్ ఎడ్ల వీనిల నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో చేపట్టిన ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు, అధికారులు, సిబ్బంది సహకారంతో విజయవంతంగా పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎడ్ల వీనిల నరేష్, ఉప సర్పంచ్ నరేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి మాధవిలత, జీపీఓ రవి, బి ఎల్ వో బలరాం వీవోఏ లావణ్య, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, భవిష్యత్‌లో కూడా ఇలాంటి కార్యక్రమాలకు అందరూ సహకరించాలని సర్పంచ్ కోరారు.



## ప్రమాదకరంగా మారిన

# బీబీపేట్ రోడ్డు వంతెన

- ప్రజల ప్రాణాలతో చెలగాటం వద్దు
- వెంటనే కొత్త బ్రిడ్జి మంజూరు చేయాలి
- మాజీ ఎంపీటీసీ కొరివి నీరజ నర్సింలు, ముద్రాజ్ కొరివి నరసింహులు డిమాండ్



## 'తెలంగాణ జలసరి' కార్యక్రమం పై అవగాహన సదస్సు.



**రెంజల్,( ప్రజా జ్యోతి) జులై. 28** రెంజల్ మండల కేంద్రంలోని తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'తెలంగాణ జలసరి' కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మండలంలోని ప్రతి గ్రామపంచాయతీలో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ బుజంగారావు సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఇంకుడు గుంతలు, పంట కుంటలు, ఊట కుంటలు, బోరు బావుల రీచార్జ్ నిర్మాణాలు, కాలువల నిర్మాణం వంటి నీటి సంరక్షణ చర్యలను గ్రామస్థుల భాగస్వామ్యంతో చేపట్టాలని తెలిపారు. అలాగే, ఇందిరమ్మ ఇళ్ల వద్ద ప్రతి కుటుంబం తప్పనిసరిగా ఒక ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఐకేపీ (×ఖూ) ఆధ్వర్యంలో మహిళా సంఘాల ద్వారా ఇంకుడు గుంతల ఏర్పాటు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఆసక్తి గలవారు మీ గ్రామ పంచాయతీల్లో ఇంకుడు గుంతల కొరకు అప్లికేషన్ చేసుకోవాలని కోరారు. మండల, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని భూగర్భ జలాల పరిరక్షణకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో ఆర్డీవో విజయ కుమారి, ఎంపీడీవో వారణాసి కమలాకర్, తాహసిల్దార్ శ్రావణ్ కుమార్,డాక్టర్ సుధాకర్, మండల విద్యాశాఖ అధికారి కట్ట ఆంజనేయులు, ఆయ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ లబ్ధిదారులకు గోడ గడియారాల పంపిణీ



**బీర్కూర్,ప్రజాజ్యోతి జూలై 28:** కిష్టాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు పూర్తి చేసిన లబ్ధిదారులకు ప్రభుత్వం తరఫున గోడ గడియారాలు పంపిణీ చేశారు. సర్పంచ్ మనేవ్వ గంగోండ, గ్రామ సెక్రటరీ శ్రీనివాస్ చేతుల మీదుగా ఇందిరమ్మ కమిటీ సభ్యుల సమక్షంలో లబ్ధిదారులకు గోడ గడియారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అంజయ్య, మాజీ సర్పంచ్ సాయిలు, హన్మగౌడ్, పుల్లేని పీరయ్య, భరత్ కుమార్, బాలమణి, గైని చిరంజీవి, చందు తదితరులు పాల్గొన్నారు.

## కోటాల్‌పల్లి గ్రామ పంచాయతీలో హరిత హారం కార్యక్రమం

పెద్ద ఎత్తున మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు





**కామారెడ్డి ప్రతినిధి జులై 28 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం కోటాల్‌పల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న హరిత హారం కార్యక్రమంలో భాగంగా కోటాల్‌పల్లి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, రహదారుల వెంట, ఖాళీ ప్రదేశాల్లో వివిధ రకాల నీడనిచ్చే, ఫలవృక్షాలు మరియు అలంకార మొక్కలను నాటారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఆకుల శ్యామ్ కుమార్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ, వాతావరణ సమతుల్యత, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన ప్రకృతిని అందించాలంటే ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి, దానిని చెట్టుగా పెంచే బాధ్యత తీసుకోవాలని అన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ కూడా అంతే ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు గోపాల్, గంగయ్య, లత, బాలయ్య, గీత, రమేశ్, పంచాయతీ కార్యదర్శి దేవలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్ సురేఖ, జీపీఓ అశోక్, ఫీల్డ్ అసిస్టెంట్ అశోక్, మేటి చిరంజీవితో పాటు గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా మొక్కలు నాటారు. పాల్గొన్న అధికారులు మాట్లాడుతూ, మొక్కలు భూమికి ప్రాణవాయువులాంటివని, పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించడంలో చెట్లు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షిస్తే గ్రామం పచ్చదనంతో కళకళలాడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు హరిత హారం కార్యక్రమానికి సంపూర్ణ మద్దతు తెలుపుతూ మొక్కల సంరక్షణకు కట్టుబడి ఉంటామని హామీ ఇచ్చారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థుల సమిష్టి సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. గ్రామంలో పచ్చదనం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని పలువురు అభిప్రాయపడ్డారు.

## కోటాల్‌పల్లి గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం అదనపు కలెక్టర్ కి వినతిపత్రం సమర్పణ

సర్పంచ్ ఆకుల శ్యాం కుమార్



**కామారెడ్డి ప్రతినిధి జూలై 28 ప్రజా జ్యోతి** గ్రామీణాభివృద్ధే రాష్ట్రాభివృద్ధికి పునాది అనే లక్ష్యంతో, కోటాల్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు గౌరవనీయులైన అదనపు కలెక్టర్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగింది. కోటాల్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని అనేక కాలనీలు, వీధుల్లో నేటికీ సి.సి. రోడ్లు లేకపోవడంతో ప్రజలు ప్రతిరోజూ తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో రహదారులు బురదమయంగా మారి పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగాలకు వెళ్లే యువత, రైతులు, మహిళలు, వృద్ధులు, గర్భిణీలు, అత్యవసర వైద్య సేవలు పొందాల్సిన రోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో అంబులెన్స్‌లు, ఇతర అత్యవసర వాహనాలు కూడా సకాలంలో చేరలేని పరిస్థితులు నెలకొంటున్నాయి. అదేవిధంగా గ్రామంలో సి.సి. డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల మురుగునీరు రోడ్లపైనే నిలిచిపోవడం, దుర్వాసన వ్యాపించడం, దోమలు అధికంగా పెరగడం, పారిశుధ్య సమస్యలు తీవ్రరూపం దాల్చడం వంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయి. దీనివల్ల డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాలు వంటి అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదం పెరుగుతోంది. చిన్నారులు, వృద్ధులు ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. గ్రామ ప్రజలు ఎన్నోసార్లు సంబంధిత అధికారుల దృష్టికి ఈ సమస్యలను తీసుకెళ్లినప్పటికీ, ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం లభించలేదు. అభివృద్ధి పనులు ఆలస్యం కావడం వల్ల ప్రజలు నిరాశకు గురవుతున్నారు. గ్రామాభివృద్ధి వేగవంతం కావాలంటే ముందుగా మౌలిక వసతుల కల్పన అత్యవసరమని ఈ సందర్భంగా వివరించడం జరిగింది. ఈ నేపథ్యంలో కోటాల్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని అన్ని అర్హత కలిగిన వీధులు, కాలనీలలో సి.సి. రోడ్లు మరియు సి.సి. డ్రైనేజీ నిర్మాణ పనులకు పరిపాలనా అనుమతులు (సాంక్షన్) మంజూరు చేసి, అవసరమైన నిధులను కేటాయించి, పనులను అత్యవసర ప్రాతిపదికన ప్రారంభించాలని గౌరవనీయులైన అదనపు కలెక్టర్ గారిని వినయపూర్వకంగా కోరడం జరిగింది. అభివృద్ధి పనులు పూర్తయితే గ్రామంలో పారిశుద్ధ్యం మెరుగుపడటమే కాకుండా, రవాణా సౌకర్యాలు మెరుగవుతాయి. ప్రజల ఆరోగ్యం పరిరక్షించబడుతుంది. విద్యార్థులు, రైతులు, మహిళలు, వృద్ధులు, వ్యాపారులు సహా అన్ని వర్గాల ప్రజలు ఎంతో ప్రయోజనం పొందుతారు. గ్రామ సౌందర్యం పెరగడంతో పాటు ప్రజల జీవన ప్రమాణాలు కూడా గణనీయంగా మెరుగుపడతాయి. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గారు వినతిపత్రాన్ని స్వీకరించి, గ్రామ ప్రజల సమస్యలను సానుకూలంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. గ్రామ ప్రజల సంక్షేమం, గ్రామాభివృద్ధి, మెరుగైన మౌలిక వసతుల కల్పనే మా ప్రధాన లక్ష్యం. ప్రజల సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో కూడా నిరంతరం ప్రజల తరఫున ప్రభుత్వ దృష్టికి సమస్యలను తీసుకెళ్తూ, అభివృద్ధి కార్యక్రమాల అమలుకు కృషి చేస్తూనే ఉంటాము

## విద్యార్థుల భోజన నాణ్యతపై సర్పంచ్ ఆకస్మిక తనిఖీ



**బీర్కూర్, ప్రజాజ్యోతి, జూలై 28:** బీర్కూర్ మండలంలోని కిష్టాపూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాల వంటశాలను గ్రామ సర్పంచ్ మానేవ్వ గంగోండ మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిశుభ్రత, ప్రభుత్వం నిర్దేశించిన మెనూ అమలును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రతిరోజూ నాణ్యమైన, పోషకాహారంతో కూడిన భోజనం అందించాలని వంట సిబ్బందికి సూచించారు. అలాగే వంటశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, గ్రామ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉగ్రవాయిలో ఉచిత వైద్య శిబిరం

ప్రజలకు విస్తృత వైద్య సేవలు

వ్యాధుల నివారణకు పరిశుభ్రత పాటించాలి: డాక్టర్ రాంబాబు

గ్రామ సర్పంచ్ అబ్బగోని మహేష్ గౌడ్

**కామారెడ్డి ప్రతినిధి జూలై 28 ప్రజా జ్యోతి** దేవునిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్సీ) పరిధిలోని ఉగ్రవాయి గ్రామంలో మంగళవారం ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా నిర్వహించిన ఈ శిబిరానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. శిబిరంలో ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. పలువురికి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. సాధారణ అనారోగ్య సమస్యలు, సీజనల్ వ్యాధుల లక్షణాలు ఉన్న వారికి వైద్యులు పరీక్షలు చేసి తగిన సూచనలు అందించారు. ఈ సందర్భంగా దేవునిపల్లి పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాంబాబు మాట్లాడుతూ వర్షాకాలంలో డయేరియా, టీబీ, మలేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. కలుషిత నీరు, అపరిశుభ్రమైన వాతావరణం వల్ల వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని, తాగునీటి విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి తగిన వైద్య సేవలు అందించేందుకు ఇలాంటి వైద్య శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయని వైద్య సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉగ్రవాయి గ్రామ సర్పంచ్ మహేష్ గౌడ్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం డి ఒకరు మృతి



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) జూలై. 28** ఇందల్వాయి మండల కేంద్రంలోని నిన్న రాత్రి 8 గంటల సమయంలో ఒక గుర్తు తెలియని 35 నుంచి 40 సంవత్సరాల గల మగ వ్యక్తి రోడ్డుపై నడుచుకుంటూ నిజామాబాద్ వైపు వెళ్ళుతుండగా గంగారం తండా గ్రామ శివారులో హనుమాన్ టెంపుల్ వద్ద ఏదో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో అట్టి వ్యక్తికి తీవ్రమైన గాయాలు కాగా నేషనల్ హైవే అంబులెన్స్ లో నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినాడు ఎవరైనా వ్యక్తిని గుర్తుపట్టినచో ఇందల్వాయి పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వవలసిందిగా కోరుచున్నాము.

## ఇందల్వాయి మండలంలో 'తెలంగాణ జలసరి' కార్యక్రమంపై గ్రామసభలు నిర్వహించాలి: ఎంపీడీవో





**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి) జులై. 28** ఇందల్వాయి: మండల కేంద్రంలోని తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'తెలంగాణ జలసరి' కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మండలంలోని ప్రతి గ్రామపంచాయతీలో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించాలని ఎంపీడీవో సూచించారు. ఎంపీడీవో ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఇంకుడు గుంతలు, పంట కుంటలు, ఊట కుంటలు, బోరు బావుల రీచార్జ్ నిర్మాణాలు, కాలువల నిర్మాణం వంటి నీటి సంరక్షణ చర్యలను గ్రామస్థుల భాగస్వామ్యంతో చేపట్టాలని తెలిపారు. అలాగే, ఇందిరమ్మ ఇళ్ల వద్ద ప్రతి కుటుంబం తప్పనిసరిగా ఒక ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఐకేపీ (×ఖూ) ఆధ్వర్యంలో మహిళా సంఘాల ద్వారా ఇంకుడు గుంతల ఏర్పాటు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఆసక్తి గలవారు మీ గ్రామ పంచాయతీల్లో ఇంకుడు గుంతల కొరకు అప్లికేషన్ చేసుకోవాలని ఎంపీడీవో కోరారు గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని భూగర్భ జలాల పరిరక్షణకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాన్ని ఎం ఎస్ ఓ డి వీరస్వామి మండల్ స్పెషల్ ఆఫీసర్. ఎంపీడీవో ఆర్టిఐ అనంతరావు. ఎంపీ ఓ టి శ్రీనివాస్. ఏపీవో పోశెట్టి. ఏఈఓ శ్రీకాంత్. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతల కిషన్. సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు సుదర్శన్. మల్లాపూర్ సర్పంచ్ మోహన్. ఇందల్వాయి సర్పంచ్ లోకని గంగమణి గంగారం. గంగారం తండా సర్పంచ్ సంగీత దిలీప్. విజయవంతం చేయడంలో సర్పంచులు, గ్రామ కార్యదర్శులు, మహిళా సంఘాల సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు సమన్వయంతో పనిచేయాలని ఎంపీడీవో పిలుపునిచ్చారు.

## ఉప సర్పంచులకు గౌరవ వేతనం మంజూరు చెయ్యాలి.

రాష్ట్ర ఉపసర్పంచుల ఫోరమ్ ఉపాధ్యక్షులు.

డిఆర్ఓ కు వినతిపత్రం అందజేత.




**రెంజల్, జులై 28(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండల ఉప సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బొట్ల కార్తీక్ ఆదేశలమేరకు ఉప సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు, కామారెడ్డి జిల్లా ఉపసర్పంచ్ ల ఇన్చార్జి ఏకార్ పాషా ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఉపసర్పంచులు జిల్లా సమీకృత భవన సముదాయనికి పెద్ద ఎత్తున తరలివెల్లి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏకార్ పాషా మాట్లాడుతూ ఉప సర్పంచ్ ల సమస్యలలను పలుమార్లు జిల్లాలలో, రాష్ట్రంలో ధర్నాలు, నిరాహార దీక్షలు, నిరసన రూపంలో చేపట్టి రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించిన ఉపసర్పంచ్ ల సమస్యలపై వివక్షతో కాలయాపన చేపడుతున్నారని ఎద్దేవా చేశారు. చట్టంలో పొందుపరిచిన సెక్షన్ 38 ప్రకారం సర్పంచ్ సమావేశానికి గైరాజార్, సర్పంచ్ పదవి ఖాళీ అయినా సందర్భంలో, ఉప సర్పంచ్ లకు బాధ్యతలు చేపట్టే విధంగా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఉపసర్పంచులకు 5000/- వార్డు సభ్యులకు 3000 /- అందించాలని, స్టాండింగ్ కమిటీలు వైస్ చైర్మన్ హోదా కల్పించాలని, ప్రారంభోత్సవ కార్యక్రమాలలో శిలాఫలకంపై ఉపసర్పంచ్ ల పేర్లను చేర్చాలని, జిల్లా సమీకృత భవనం సముదాయ ఆవరణంలో జిల్లా రెవెన్యూ అధికారి గీతా కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు మహేష్, వివిధ గ్రామాల ఉపసర్పంచులు తదితరులు ఉన్నారు.

## ఉపసర్పంచులు, వార్డు సభ్యుల హక్కుల కోసం

# రాష్ట్రవ్యాప్త పోరాటానికి సిద్ధం

డిమాండ్లపై కామారెడ్డి జాయింట్ కలెక్టర్ విక్టర్‌కు వినతిపత్రం

గౌరవ వేతనాలు, శిలాఫలకాలపై పేర్లు, సెక్షన్ 38 అమలు చేయాలని విజ్ఞప్తి



**కామారెడ్డి ప్రతినిధి జూలై 28 ప్రజా జ్యోతి** రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఉపసర్పంచులు, వార్డు సభ్యుల సమస్యల పరిష్కారం కోసం కామారెడ్డి జిల్లా ఉపసర్పంచులు, వార్డు సభ్యుల ప్రతినిధులు జిల్లా జాయింట్ కలెక్టర్ విక్టర్ గారిని కలిసి వినతిపత్రం సమర్పించారు. గ్రామ పాలనలో కీలక పాత్ర పోషిస్తున్న ఉపసర్పంచులు, వార్డు సభ్యులకు తగిన గుర్తింపు, గౌరవం కల్పించాలని వారు కోరారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉపసర్పంచులు, వార్డు సభ్యుల సమస్యలను జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా ఉపసర్పంచులకు నెలకు రూ.5,000 గౌరవ వేతనం, ప్రతి వార్డు సభ్యుడికి నెలకు రూ.3,000 గౌరవ వేతనం ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ఏర్పాటు చేసే శిలాఫలకాలపై కేవలం కొంతమంది పేర్లు మాత్రమే కాకుండా, ఉపసర్పంచుల పేర్లను కూడా తప్పనిసరిగా నమోదు చేయాలని కోరారు. అదేవిధంగా ఏ వార్డులో అభివృద్ధి పనులు జరుగుతాయో ఆ వార్డు సభ్యుడి పేరును కూడా శిలాఫలకంపై పొందుపరచాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ అభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్రను గుర్తించాలని పేర్కొన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి చట్టంలోని సెక్షన్ 38ను పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరారు. అలాగే మండల స్థాయి పంచాయతీ సమావేశాలకు సర్పంచ్, పంచాయతీ కార్యదర్శితో పాటు ఉపసర్పంచిని కూడా అధికారికంగా ఆహ్వానించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవల చెక్ పవర్ రద్దు అంశంపై వస్తున్న ప్రచారాలు, వదంతులపై ప్రభుత్వం వెంటనే స్పందించి స్పష్టమైన ప్రకటన చేయాలని ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఉపసర్పంచుల అధికారాలను, బాధ్యతలను తగ్గించే ఎలాంటి నిర్ణయాలను తాము అంగీకరించబోమని స్పష్టం చేశారు. "గ్రామ పాలనలో ఉపసర్పంచులు, వార్డు సభ్యుల పాత్ర ఎంతో కీలకం. వారి గౌరవం, హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి. సమస్యలు పరిష్కరించని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉపసర్పంచులు, వార్డు సభ్యులందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టాల్సి వస్తుంది" అని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపసర్పంచులు, వార్డు సభ్యుల ప్రతినిధులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా నడుస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

## ఎల్ ఎస్ ఓ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు ప్రకాష్ నాయక్ డిమాండ్



**కామారెడ్డి ప్రతినిధి జూలై 28 ప్రజా జ్యోతి** బాన్సువాడ మండల కేంద్రంలో అనుమతులు లేకుండా కొనసాగుతున్న ప్రైవేట్ విద్యాసంస్థలు, నవోదయ కోచింగ్ సెంటర్లపై విద్యాశాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని లంబాడి స్టూడెంట్ ఆర్గనైజేషన్ (ఎల్ ఎస్ ఓ) డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా ఎల్ ఎస్ ఓ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు ప్రకాష్ నాయక్ మాట్లాడుతూ.. బాన్సువాడ పట్టణంలో కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు నిబంధనలకు విరుద్ధంగా నవోదయ కోచింగ్ సెంటర్ల పేరుతో తరగతులు నిర్వహిస్తున్నాయని ఆరోపించారు. అలాగే కొన్ని పాఠశాలల్లోనే విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాంలు విక్రయిస్తూ విద్యను వ్యాపారంగా మారుస్తున్నారని విమర్శించారు. నవోదయ కోచింగ్ పేరుతో విద్యార్థుల నుంచి ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్నారని, విద్యార్థుల అడ్మిషన్లు ఇతర పాఠశాలల్లో ఉండగా కోచింగ్ పేరుతో వారిని మోసం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాలైన మధ్యప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర తదితర ప్రాంతాల నుంచి విద్యార్థులను తీసుకొచ్చి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. విద్యా హక్కు చట్టం నిబంధనలను ఉల్లంఘిస్తున్న విద్యాసంస్థలపై అధికారులు వెంటనే విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని ఎల్ ఎస్ ఓ తరఫున డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. విద్యాశాఖ అధికారులు ఇప్పటికైనా స్పందించకపోతే ఏం ఈ ఓ డి ఈ వో కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎల్ ఎస్ ఓ బాన్సువాడ పట్టణ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, అజయ్, రమేష్, మోహన్, రవి, అర్జున్ ముదిరాజ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఫారెస్ట్ అధికారుల వేధింపులు భరించలేక

# గిరిజన రైతు ఆత్మహత్యాయత్నం

బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలి

సీపీఎం డిమాండ్

ఫారెస్ట్ అధికారి జయశ్రీని సస్పెండ్ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్





**కామారెడ్డి ప్రతినిధి జూలై 28 ప్రజా జ్యోతి** ఫారెస్ట్ అధికారుల వేధింపులు తట్టుకోలేక రాజంపేట మండలం షేర్ శంకర్ తండాకు చెందిన గిరిజన రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన తీవ్ర ఆందోళనకు దారితీసింది. చికిత్స పొందుతున్న బాధిత రైతును సీపీఎం నాయకులు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి కే. చంద్రశేఖర్ మాట్లాడుతూ గిరిజన రైతులపై ఫారెస్ట్ అధికారులు అనుసరిస్తున్న తీరును తీవ్రంగా ఖండించారు. షేర్ శంకర్ తండాకు చెందిన రైతు ఫారెస్ట్ అధికారి జయశ్రీ వేధింపులు, బెదిరింపులు తట్టుకోలేకనే పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారని ఆరోపించారు. గిరిజనులు తరతరాలుగా అడవులను నమ్ముకుని జీవిస్తున్నారని, తమ జీవనాధారం కోసం సాగు చేసుకుంటున్న భూముల విషయంలో వారిపై వేధింపులకు పాల్పడటం సరికాదని అన్నారు. ఫారెస్ట్ అధికారులు చట్టాలను అమలు చేసే పేరుతో గిరిజనులను భయభ్రాంతులకు గురిచేయడం, కేసులు పెడతామని బెదిరించడం దారుణమని పేర్కొన్నారు. గిరిజనులను బెదిరించడం సిగ్గుచేటు ఫారెస్ట్ అధికారులు బహిరంగంగానే గిరిజన రైతులను బెదిరిస్తూ, వారి సమస్యలను పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని చంద్రశేఖర్ విమర్శించారు. పేద గిరిజన కుటుంబాలు తమ జీవనోపాధి కోసం సాగు చేసుకుంటున్న భూములపై దాడులు చేయడం, వారిని ఇబ్బందులకు గురిచేయడం వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పెద్ద పారిశ్రామికవేత్తలకు వేల ఎకరాల భూములను లీజులకు ఇస్తూ అడవుల నాశనాన్ని పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అదే సమయంలో గిరిజనులు తమ బతుకుదెరువు కోసం ఒకటి, రెండు ఎకరాల్లో వ్యవసాయం చేసుకుంటే వారిపై చర్యలు తీసుకోవడం అన్యాయమని అన్నారు. జిల్లా ఫారెస్ట్ కార్యాలయం ముట్టడికి హెచ్చరిక గిరిజనులపై ఫారెస్ట్ అధికారుల వేధింపులు కొనసాగితే సీపీఎం ఆధ్వర్యంలో గిరిజనులను ఐక్యం చేసి జిల్లా ఫారెస్ట్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని చంద్రశేఖర్ హెచ్చరించారు. బాధిత రైతును వేధించిన ఫారెస్ట్ అధికారి జయశ్రీని వెంటనే సస్పెండ్ చేయాలని, ఆమెపై క్రిమినల్ కేసులు నమోదు చేసి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. గిరిజన రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొత్త నరసింహులు, ముదాం అరుణ్, స్టాలిన్ తదితర నాయకులు పాల్గొన్నారు

## ప్రమాదకరంగా మారిన బీబీపేట్ రోడ్డు వంతెన

**కామారెడ్డి ప్రతినిధి జూలై 28 ప్రజా జ్యోతి** కామారెడ్డి జిల్లా బీబీపేట్ మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై ఉన్న వంతెన ప్రమాదకరంగా మారడంతో ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత వర్షాకాలంలో వంతెన దెబ్బతిని కూలిపోయే పరిస్థితి ఏర్పడినప్పటికీ, ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం చూపకపోవడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం మళ్లీ వర్షాకాలం ప్రారంభం కావడంతో రహదారి పరిస్థితి మరింత దారుణంగా మారింది. రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఈ మార్గంలో ప్రయాణించే వారు ప్రమాదాలకు గురవుతున్నారని గ్రామస్తులు తెలిపారు. అనేక సందర్భాల్లో ప్రమాదాలు జరిగినప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించకపోవడం బాధాకరమని అన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ కొరివి నీరజ నర్సింలు మాట్లాడుతూ, ప్రజల ప్రాణ భద్రతకు సంబంధించిన ఇలాంటి ముఖ్యమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. బీబీపేట్ మండల కేంద్రంలోని ఈ వంతెనపై ప్రతిరోజూ వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తాయని, చిన్న సమస్యగా భావించి నిర్లక్ష్యం చేయడం సరికాదని అన్నారు. ముద్రాజ్ కొరివి నరసింహులు మాట్లాడుతూ, "ప్రజల సమస్యలను రాజకీయ కోణంలో చూడకుండా పరిష్కరించాలి. మాకు ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేదు. ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులు వెంటనే చేపట్టాలి. ఎన్నికలు వచ్చే వరకు వేచి చూసే పరిస్థితి ఉండకూడదు" అని పేర్కొన్నారు. బీబీపేట్ ప్రాంతం నాలుగు జిల్లాలకు కీలకమైన కూడలిగా ఉందని తెలిపారు. కామారెడ్డి, సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల, మెదక్ జిల్లాల నుంచి నిత్యం అనేక మంది ప్రజలు ఈ రహదారిపై ప్రయాణిస్తుంటారని చెప్పారు. ఇంతటి ప్రాధాన్యత ఉన్న రహదారి, వంతెన పరిస్థితిని పట్టించుకోకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ వంతెనకు తాత్కాలిక మరమ్మతులు కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని, వెంటనే కొత్త బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని వారు ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. బీబీపేట్ గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కూడా ఇదే డిమాండ్ చేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి ప్రజల సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు

## రేషన్ కార్డుల ఈ-కేవైసీకి మరోరెండు రోజులే గడువు

లబ్ధిదారులు వెంటనే రేషన్ షాపులకు వెళ్లి ప్రక్రియ పూర్తి చేసుకోవాలి

మద్నూర్ మండల తహసీల్దార్ ఎం డి ముజిబ్ సూచన



**బిచ్కుంద ప్రతినిధి జూలై 28 (ప్రజా జ్యోతి )** కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల్ కేంద్రం: రేషన్ కార్డులకు సంబంధించి ఈ-కేవైసీ నమోదు ప్రక్రియను పూర్తి చేయని లబ్ధిదారులు వెంటనే అప్రమత్తం కావాలని మద్నూర్ మండల తహసీల్దార్ ఎం డి ముజిబ్ సూచించారు. ఈ-కేవైసీ పూర్తి చేసుకోవడానికి ఇంకా రెండు రోజులు మాత్రమే గడువు మిగిలి ఉందని, గడువు లోపు ప్రతి రేషన్ కార్డు దారుడు తప్పనిసరిగా సమీపంలోని రేషన్ దుకాణానికి వెళ్లి ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని ఆమె తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పౌర సరఫరాల సేవలు, సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన లబ్ధిదారులకు సక్రమంగా అందించేందుకు రేషన్ కార్డుల ఈ-కేవైసీ ప్రక్రియ చేపట్టినట్లు తహసీల్దార్ పేర్కొన్నారు. అయితే కొంతమంది లబ్ధిదారులు ఇప్పటికీ ఈ-కేవైసీ నమోదు చేయించుకోలేదని, వారు చివరి సమయం వరకు వేచి చూడకుండా వెంటనే పూర్తి చేసుకోవాలని ఆమె కోరారు. మద్నూర్ మండల పరిధిలోని అన్ని గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో ఉన్న రేషన్ కార్డు లబ్ధిదారులు తమ ఆధార్ వివరాలతో రేషన్ షాపులకు వెళ్లి ఈ-కేవైసీ నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ ప్రక్రియ పూర్తికాకపోతే భవిష్యత్తులో రేషన్ సరఫరా, ప్రభుత్వ సేవల విషయంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపారు. రేషన్ డీలర్లు కూడా తమ పరిధిలోని లబ్ధిదారులకు సమాచారం అందించి, ఈ-కేవైసీ నమోదు వేగవంతం చేయాలని తహసీల్దార్ ఆదేశించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నిర్ణీత గడువులోగా తమ రేషన్ కార్డుల ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## గర్గుల్ గ్రామంలో దోమల నివారణకు ఫాగింగ్ కార్యక్రమం

ప్రజల ఆరోగ్య పరిరక్షణకు గ్రామ పంచాయతీ ప్రత్యేక చర్యలు



**కామారెడ్డి ప్రతినిధి జూలై 28 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలో దోమల నివారణకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఫాగింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వర్షాకాలంలో దోమల వ్యాప్తి పెరిగే అవకాశం ఉండటంతో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామంలోని పలు ప్రాంతాల్లో ఫాగింగ్ చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చింతల దివ్య రవితేజ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణకు, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు పంచాయతీ తరఫున నిరంతరం చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దోమల వల్ల వచ్చే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ సెక్రటరీ రవితేజ గౌడ్, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో పరిశుభ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని వారు కోరారు.

# ఉపసర్పంచులు, వార్డు సభ్యుల హక్కుల కోసం రాష్ట్రవ్యాప్త పోరాటానికి సిద్ధం

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉపసర్పంచులు, వార్డు సభ్యుల సమస్యలను జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా ఉపసర్పంచులకు నెలకు రూ.5,000 గౌరవ వేతనం, ప్రతి వార్డు సభ్యుడికి నెలకు రూ.3,000 గౌరవ వేతనం ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ఏర్పాటు చేసే శిలాఫలకాలపై కేవలం కొంతమంది పేర్లు మాత్రమే కాకుండా, ఉపసర్పంచుల పేర్లను కూడా తప్పనిసరిగా నమోదు చేయాలని కోరారు. అదేవిధంగా ఏ వార్డులో అభివృద్ధి పనులు జరుగుతాయో ఆ వార్డు సభ్యుడి పేరును కూడా శిలాఫలకంపై పొందుపరచాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ అభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్రను గుర్తించాలని పేర్కొన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి చట్టంలోని సెక్షన్ 38ను పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరారు. అలాగే మండల స్థాయి పంచాయతీ సమావేశాలకు సర్పంచ్, పంచాయతీ కార్యదర్శితో పాటు ఉపసర్పంచిని కూడా అధికారికంగా ఆహ్వానించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవల చెక్ పవర్ రద్దు అంశంపై వస్తున్న ప్రచారాలు, వదంతులపై ప్రభుత్వం వెంటనే స్పందించి స్పష్టమైన ప్రకటన చేయాలని ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఉపసర్పంచుల అధికారాలను, బాధ్యతలను తగ్గించే ఎలాంటి నిర్ణయాలను తాము అంగీకరించబోమని స్పష్టం చేశారు.

“గ్రామ పాలనలో ఉపసర్పంచులు, వార్డు సభ్యుల పాత్ర ఎంతో కీలకం. వారి గౌరవం, హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి. సమస్యలు పరిష్కరించని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉపసర్పంచులు, వార్డు సభ్యులందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టాల్సి వస్తుంది” అని వారు హెచ్చరించారు.ల ఈ కార్యక్రమంలో పలువురు ఉపసర్పంచులు, వార్డు సభ్యుల ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యామంత్రులకు ఏమౌతోంది

విద్యార్థుల నిరసనల అనంతరం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. దీంతో ఆయన మోదీ ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖలో గడువు ముగియక ముందే బాధ్యతల నుంచి తప్పుకున్న మంత్రుల జాబితాలో చేరిపోయారుభారత విద్యా వ్యవస్థపై జంతర్ మంతర్ వద్ద మొదలైన ప్రశ్నలు, వారం రోజుల్లోనే దేశవ్యాప్త యువజన ఆందోళనగా మారాయి. కాక్రోచ్ జనతా పార్టీ డిమాండ్లను ఆమోదించిన తర్వాత ఈ ఉద్యమ ముగింపును ప్రకటించారు.అయితే, ఈ ఉద్యమం భారత విద్యా వ్యవస్థ, పరీక్షల నిర్వహణ తీరు, ప్రభుత్వ ప్రాధాన్యతలపై ఒక కొత్త చర్చకు తెరలేపింది. ఇప్పుడు ప్రశ్నలు కేవలం ప్రస్తుత విద్యాశాఖ మంత్రిపైనే కాకుండా, మోదీ ప్రభుత్వ హయాంలో విద్యా మంత్రిత్వ శాఖ నడిచిన మొత్తం దిశపైనే వ్యక్తమవుతున్నాయి.2014 నుంచి ఇప్పటివరకు స్మృతి ఇరానీ, ప్రకాశ్ జావదేకర్, రమేశ్ పోఖ్రియాల్ ‘నిశంక్’, ధర్మేంద్ర ప్రధాన్ నాయకత్వంలో విద్యా మంత్రిత్వ శాఖ సరికొత్త విద్యా విధానాన్ని, సంస్థాగత మార్పులను, భావజాలపరమైన ఎన్నో చర్చలను చూసింది.ఈ సంవత్సరాలలో విద్యా వ్యవస్థను మెరుగుపరచడం కంటే భావజాల మార్పులకే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారని విమర్శకులు ఆరోపిస్తుండగా, ప్రభుత్వం మాత్రం దీనిని ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉన్న నిర్మాణాత్మక సంస్కరణల ప్రక్రియగా పేర్కొంటోంది. ఇలాంటి పరిస్థితుల్లో, మోదీ హయాంలోని నలుగురు విద్యాశాఖ మంత్రుల పాత్రను ఏ కోణంలో చూడాలనే ప్రశ్నను ప్రస్తుత వివాదం మరోసారి తెరపైకి తెచ్చింది.12 ఏళ్ల మోదీ ప్రభుత్వంలో విద్యా మంత్రిత్వ శాఖ మాత్రమే నలుగురు వేర్వేరు మంత్రుల మారిన ఏకైక కీలక శాఖగా నిలిచింది. అదే సమయంలో హోం, విదేశీ వ్యవహారాలు, ఆర్థిక, రక్షణ, ఆరోగ్య వంటి మంత్రిత్వ శాఖలలో మాత్రం దాదాపు స్థిరత్వం కొనసాగింది.ముఖ్యమైన విషయమేమిటంటే, ఈ ముగ్గురు మాజీ విద్యాశాఖ మంత్రులు పదవుల నుంచి తప్పుకున్న కొద్ది సంవత్సరాలకే వివిధ కారణాల వల్ల కేంద్ర క్యాబినెట్ నుంచి కూడా పూర్తిగా కనుమరుగయ్యారు.సమాచార-ప్రసార శాఖలో గత 12 ఏళ్ల వ్యవధిలో ఏడుగురు కేంద్ర మంత్రులు, సంస్కృతి మంత్రిత్వ శాఖలో ఐదుగురు కేంద్ర మంత్రులు మారారు.మోదీ ప్రభుత్వ మొదటి విడత పదవీకాలంలో స్మృతి ఇరానీ, ప్రకాశ్ జావదేకర్ మానవ వనరుల వికాస మంత్రిత్వ శాఖ బాధ్యతలను నిర్వహించారు. మోదీ 2.0 హయాంలో ఈ బాధ్యత రమేశ్ పోఖ్రియాల్ నిశంక్‌కు దక్కింది.అయితే, 2021లో జరిగిన క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణ సమయంలో ధర్మేంద్ర ప్రధాన్‌ను కేంద్ర విద్యాశాఖ మంత్రిగా నియమించారు. ఆయన రాజీనామా డిమాండ్‌తో కాక్రోచ్ జనతా పార్టీ మద్దతుదారులు నెల రోజుల పాటు జంతర్ మంతర్ వద్ద ఆందోళనకు కూర్చున్నారు, చివరికి కేంద్ర ప్రభుత్వం ఆ ఒత్తిడికి తలొగ్గింది. పార్లమెంటులో నీట్ లీక్ వ్యవహారంపై చర్చ జరపడానికి మోదీ ప్రభుత్వం అంగీకరించింది, కానీ, రాజీనామా డిమాండ్‌ను చర్చకు షరతుగా పెట్టవద్దని ప్రతిపక్షాలకు కోరుతూ వచ్చింది. నీట్ పరీక్ష లీక్ కేసును పక్కన పెడితే, సంఘ్‌కు సంబంధించిన అన్ని ప్రధాన లక్ష్యాలను ధర్మేంద్ర ప్రధాన్ ఎలాంటి హడావుడి లేకుండా అమలు చేయడంలో విజయం సాధించారు..2014లో ఏర్పాటైన మొదటి మోదీ క్యాబినెట్‌లో ధర్మేంద్ర ప్రధాన్‌ను పెట్రోలియం శాఖ మంత్రిగా నియమించారు. ఆ తర్వాత మోదీ 2.0లో ఆయన విద్యాశాఖ మంత్రి అయ్యారు, మోదీ 3.0 పదవీకాలంలోనూ ఆ బాధ్యతల్లోనే కొనసాగారు.ఆయన పదవీకాలంలో జాతీయ విద్యా విధానానికి ఊతం లభించింది. మాతృభాష, పలు భాషల్లో విద్యను ఆయన ప్రోత్సహించారు. కానీ, త్రిభాషా సూత్రంపై తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వంతో సుదీర్ఘకాలం పాటు వివాదాలకు కేంద్రబిందువుగా నిలిచారు.. రాజకీయ జోక్యం, ‘హిందీ రుద్దడం’ లాంటి ఆరోపణలను ప్రత్యర్థులు ఆయనపై గుప్పించారు, దీనివల్ల విద్యా విధానం కేంద్రం వర్సెస్ రాష్ట్రాల వివాదంగా మారింది.మోదీ పాలనలో విద్యాశాఖలో అవలంబించిన విధానాలన్నీ వామపక్ష భావజాలాన్ని తొలగించే లక్ష్యంతోనే అమలయ్యాయని శరద్ గుప్తా పేర్కొన్నారు.భారత విద్యా వ్యవస్థ నుంచి వామపక్ష విద్యా విధానాన్ని తొలగించడమే సంఘ్ ప్రధాన లక్ష్యం..2014లో స్మృతి ఇరానీని మానవ వనరుల అభివృద్ధి(హెచ్ఆర్డీ) మంత్రిగా నియమించినప్పుడు, ఆమె రాహుల్ గాంధీ చేతిలో ఓడిపోయిన తర్వాత క్యాబినెట్‌లో భాగమయ్యారు.మోదీ రెండవ విడత పదవీకాలంలో మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ పేరును మార్చారు. జాతీయ విద్యా విధానంలోని ప్రధాన సిఫార్సులలో భాగంగా ‘విద్యపై మరింత దృష్టి పెట్టడానికి’ కేంద్ర ప్రభుత్వం ఈ మార్పు చేసింది.1985 కంటే ముందు ఈ శాఖను ‘విద్యా మంత్రిత్వ శాఖ’ అనే పిలిచేవారు. అప్పటి ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ పాలనలో దీని పేరును మార్చారు. అప్పట్లో ‘విద్యను మరింత విస్తృత కోణంలో చూడటం’ దీని వెనుక ఉన్న ఉద్దేశంగా చెప్పారు.2014 లోక్‌సభ ఎన్నికల అఫిడవిట్ ప్రకారం, స్మృతి ఇరానీ చదువు 12వ తరగతి వరకే సాగింది. దీనిని కాంగ్రెస్ ఒక పెద్ద అంశంగా మార్చింది. అయితే, ఆమె పార్లమెంటులో హిందీ, ఇంగ్లీష్ భాషల్లో తన వాదనను చాలా స్పష్టంగా, బలంగా వినిపిస్తారని చెబుతూ బీజేపీ ఈ విమర్శలను తోసిపుచ్చింది.నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయిన తర్వాతే నూతన విద్యా విధానంపై కసరత్తు మొదలైంది.మంత్రిత్వ శాఖలో స్మృతి ఇరానీ పదవీకాలంలో నూతన

# గ్రామాభివృద్ధే లక్ష్యం... ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలి

## కామారెడ్డి మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులకు అవగాహన సమావేశం





**కామారెడ్డి, ప్రతినిధి జూలై 28 (ప్రజా జ్యోతి)** గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో పారదర్శకంగా, సమర్థవంతంగా అమలు చేయాలని కామారెడ్డి మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) హేబ్సిబ రాణి అన్నారు. మంగళవారం కామారెడ్డి మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ సర్పంచ్‌లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆమె మాట్లాడారు.

ఈ సమావేశంలో మండల పంచాయతీ అధికారి (ఎంపీఓ) త్రివేద్, స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి పాల్గొని గ్రామ పంచాయతీల అభివృద్ధి, ప్రభుత్వ పథకాల అమలు, ఆర్థిక నిర్వహణ, గ్రామస్థాయి ప్రణాళికల రూపకల్పన తదితర అంశాలపై సమగ్రంగా వివరించారు. గ్రామ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను చేపట్టడం ద్వారా గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని సూచించారు.

### జలసిరి కార్యక్రమంతో నీటి వనరుల అభివృద్ధి

జలసిరి కార్యక్రమం ద్వారా గ్రామాల్లో నీటి వనరులను పరిరక్షించడం, భూగర్భ జలాల మట్టాన్ని పెంచడం, వర్షపు నీటిని సంరక్షించడం, రైతులకు సాగునీటి సౌకర్యాలను మెరుగుపరచడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా చెక్‌డ్యామ్‌ల నిర్మాణం, చెరువుల పూడికతీత, ఫామ్ పాండ్ల ఏర్పాటు, వాటర్‌షెడ్ అభివృద్ధి, వర్షపు నీటి సంరక్షణ వంటి పనులను నాణ్యతతో చేపట్టాలని సూచించారు. ఈ చర్యలతో భూగర్భ జలాలు పెరిగి, వ్యవసాయ దిగుబడులు మెరుగుపడి, రైతుల ఆదాయం పెరుగుతుందని వివరించారు.

### గ్రామసభల ద్వారానే జీపీడీపీ రూపకల్పన

గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (జీపీడీపీ) గ్రామ ప్రజల భాగస్వామ్యంతో రూపొందించాల్సిన ముఖ్యమైన వార్షిక ప్రణాళిక అని అధికారులు పేర్కొన్నారు. గ్రామసభల్లో ప్రజల అవసరాలను గుర్తించి, ప్రాధాన్యత క్రమంలో పనులను ఎంపిక చేసి, బడ్జెట్ రూపొందించి, గ్రామసభ ఆమోదంతో అమలు చేయాలని సూచించారు. తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, ఉపాధి, మహిళా మరియు శిశు సంక్షేమం వంటి అన్ని రంగాలకు ప్రాధాన్యం ఇవ్వాలని వివరించారు.

### ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన గృహరహిత, నిరుపేద కుటుంబాలకు శాశ్వత గృహాలు అందించడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటిస్తూ, నిర్మాణ పనులను వేగవంతం చేసి ప్రతి అర్హ కుటుంబానికి పక్కా ఇల్లు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గృహ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని అధికారులకు ఆదేశించారు.

### గ్రామ పంచాయతీల అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి

గ్రామాల్లో రహదారుల నిర్మాణం, తాగునీటి సరఫరా, వీధి దీపాల ఏర్పాటు, మురుగు కాలువల నిర్మాణం, పారిశుద్ధ్య నిర్వహణ, ఘన-ద్రవ వ్యర్థాల నిర్వహణ, మొక్కల పెంపకం, హరితహారం, చెరువుల అభివృద్ధి, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధి, ఆరోగ్య శిబిరాలు, ఉపాధి హామీ పనులు, గ్రామ సౌందర్యీకరణ వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులు సూచించారు.

16వ ఆర్థిక సంఘం నిధులను పారదర్శకంగా వినియోగించాలి 16వ ఆర్థిక సంఘం ద్వారా గ్రామ పంచాయతీలకు అందుతున్న గ్రాంట్లను నిబంధనల మేరకు వినియోగించాలని సమావేశంలో స్పష్టం చేశారు. తాగునీటి సదుపాయాలు, పారిశుద్ధ్యం, ఘన-ద్రవ వ్యర్థాల నిర్వహణ, వీధి దీపాలు, ప్రజా ఆస్తుల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ, డిజిటల్ సేవల అభివృద్ధికి నిధులను కేటాయించాలని సూచించారు. ఖాతాలను సక్రమంగా నిర్వహించడం, సామాజిక తనిఖీలు నిర్వహించడం, వినియోగ ధృవీకరణ పత్రాలను సకాలంలో సమర్పించడం ద్వారా పారదర్శక పాలనకు కట్టుబడి ఉండాలని పేర్కొన్నారు.

### సర్పంచ్‌ల సామర్థ్యాభివృద్ధిపై ప్రత్యేక శిక్షణ

సర్పంచ్‌లు గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నందున వారికి అవసరమైన సామర్థ్యాభివృద్ధి శిక్షణను నిర్వహించారు. పంచాయతీ రాజ్ చట్టాలు, ఆర్థిక నిర్వహణ, ఈ-పంచాయతీ సేవలు, జీపీడీపీ తయారీ, నీటి నిర్వహణ, పారిశుద్ధ్యం, నాయకత్వ నైపుణ్యాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రికార్డుల నిర్వహణ, సామాజిక తనిఖీ వంటి అంశాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు. ఈ శిక్షణ ద్వారా గ్రామస్థాయిలో మెరుగైన పాలన, నిధుల సమర్థ వినియోగం, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించవచ్చని అధికారులు తెలిపారు.

### అందరూ సమన్వయంతో పనిచేయాలి

గ్రామాల సమగ్రాభివృద్ధికి ప్రజాప్రతినిధులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో పిలుపునిచ్చారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రతి అర్హ లబ్ధిదారునికి చేరేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ప్రజల భాగస్వామ్యంతో గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు పాల్గొని గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించి, ప్రభుత్వ మార్గదర్శకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని నిర్ణయించారు.

# నిరసనలకు ‘సుప్రీం’ ఛత్రం!

ఉద్యమించటం, నిరసనలు వ్యక్తం చేయటం నేరమన్న అభిప్రాయం వ్యవస్థల్లో నరనరానా వ్యాపించింది. ఒక బ్యానర్‌తోనో, ఒక జెండాతోనో, నిర్దిష్టమైన ఎజెండాతోనో జనం రోడ్లపైకి రాగానే లాఠీలు పైకి లేవడం, బాష్పవాయు గోళాలు వర్షించడం... ఉద్యమకారుల్ని ఈడ్చుకెళ్లడం, పిడిగుద్దులు, బూటుకాళ్లతో తన్నడాలు రివాజయ్యాయి. కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) ఉద్యమంలోనైతే పెల్లెట్లనుంచి ఏకే--47 బుల్లెట్ల వరకూ కనబడటం అందరినీ దిగ్భ్రాంతిపరిచింది. ఈ నేపథ్యంలో సోమవారం సుప్రీంకోర్టు ధర్మాసనం శాంతియుత నిరసనలపట్ల ఎలా వ్యవహరించాలో తెలియజేస్తూ మార్గదర్శ కాలు జారీచేస్తామనటం స్వాగతించదగింది. నిరసనలు రాజ్యాంగం ప్రసాదించిన హక్కనీ, వాటిని నిరాకరించటం సరికాదనీ వ్యాఖ్యానించింది. పాలకులూ, వారిని సమర్థించే కొన్ని వర్గాలూ ఈ సంగతి మరిచి చాన్నాళ్లయింది. ఉద్యమాలూ, నిరసనలను ఏవగించుకునే జాతీయ మీడియా చానెళ్లకు కూడా కొదవలేదు.

దగ్గర వాటర్ బాటిళ్లు తప్ప మరేం లేని 15, 16 ఏళ్ల పిల్లల్ని... అందునా ఆడపిల్లల్ని గూండాలుగా అభివర్ణించే స్థాయికి అవి దిగజారాయి. ఆడపిల్లల ఛాతీపై చేతులువేసి నెట్టడం, చెంపదెబ్బలు కొట్టడం, లాఠీలతో మోదటం ఏ రకంగా సమర్థనీయం? వారు కనీసం ప్రతిఘటించే ప్రయత్నం కూడా చేయలేదే! విధి నిర్వహణలోవున్న పాత్రికేయుల్నీ, పక్కన నిలబడి చూస్తున్నవారినీ కూడా తలలు పగలగొట్టారు. పెల్లెట్లతో గాయపరిచారు. ఇలా అతిగా ప్రవర్తించిన సిబ్బంది మాస్కులు, స్వెట్టర్లు ధరించి వివరాలు తెలియకుండా జాగ్రత్త పడ్డారు. డీకే బసు వర్సెస్ పశ్చిమ బెంగాల్ కేసులో వెలువరించిన తీర్పులో చట్టబద్ధమైన విధి నిర్వహణలో ఉండే ప్రతి పోలీసు అధికారి తప్పనిసరిగా తమ గుర్తింపు తెలిసేలా ఉండాలని సుప్రీంకోర్టు నిర్దేశించింది. అటుపై అది సీఆర్‌పీసీలో 41--బి సెక్షన్‌గా, ఇప్పుడు బీఎన్‌ఎస్‌లో సెక్షన్--36గా చేరింది. బలప్రయోగం చేయటానికి రాజ్యానికున్న అధికారం తాలూకు బాధ్యతను నిర్దిష్టంగా గుర్తించదగిన వ్యక్తికి ఆపాదించగలిగేలా ఉండాలన్న రాజ్యాంగపరమైన హామీ ఇది.

పెద్దయెత్తున జనం పాల్గొనే ఆందోళనల్లో నేరగాళ్లు చొరబడే



అవకాశాలు లేకపోలేదు. అవాంఛనీయ ఘటనలకు పాల్పడే అవకాశాలు తోసిపుచ్చలేం. అలాంటివారిని గుర్తించి అదుపు చేయటానికే సాధారణ దుస్తుల్లో పోలీసు సిబ్బంది ఉంటారు. అంతకన్నా ముందు నిరసన జరిగే ప్రాంతాన్ని నిరంతరం నిఘా కళ్లు చూస్తుంటాయి. అలాంటపుడు ఊరేగింపు జరపాలని సీజేపీ నిర్ణయించిన రోజు వేకువజామున జంతర్‌మంతర్‌లో పెద్ద పెద్ద రాళ్లతో కూడిన ట్రక్కు, అప్పటికే పూర్తిగా ధ్వంసమైన వాహనం ఎలా చేరాయి? అప్రమత్తంగా ఉన్న కార్యకర్తలు వెనువెంటనే వీడియోలు తీసి సామాజిక మాధ్యమాల్లో పెట్టారు. అప్పుడైనా చర్యలుంటే పోలీసులపై జరిగాయంటున్న దాడులకు ఆస్కారం ఉండేది కాదు. కానీ అటుతర్వాత విచక్షణారహితంగా ఉద్యమకారుల్ని కొట్టారు. తలలకు గాయాలై నెత్తురోడుతున్నవారు అనేకమంది వీడియోల్లో కనబడ్డారు. కొందరికి చేతులు విరిగాయి. లాఠీచార్జి చేసేటపుడు మోకాలు దాటి పై భాగంలో కొట్టడం చట్టవిరుద్ధం.

ఈ నెల 25న బిహార్ బంద్ సందర్భంగా శివాన్ జిల్లాలో ఉద్యమకారులతో ఘర్షణ చోటుచేసుకున్నప్పుడు ఒక కానిస్టేబుల్ ఏకే--47తో కాల్పులు జరుపుతూ కెమెరాలకు చిక్కాడు. 15 యేళ్ల బాలుడితోసహా ముగ్గురు గాయపడ్డారని అంటున్నా పోలీసులు మాత్రం ఆ కాల్పులవల్ల ఎవరూ గాయపడలేదంటున్నారు. నిరాయుధ పౌరులపై మిలిటరీ గ్రేడ్ ఆయుధాలు ఉపయోగించరాదన్న ప్రాథమిక పరిజ్ఞానం కూడా అతగాడికి లేదని అర్థమవుతుంది. అతన్ని సస్పెండ్ చేశారు సరేగానీ... కనీస అవగాహన లేనివారికి ఇటువంటి ప్రమాదకర ఆయుధాలు ఎలా ఇచ్చారన్నది తేల్చాలి. మొన్న శుక్రవారం విజయవాడలో విద్యార్థి, యువజన సంఘాల ‘చలో లోక్‌భవన్’లో సైతం ఇలాంటి దృశ్యాలే దర్శనమిచ్చాయి. ఏపీలో అమలయ్యేది రెడ్ బుక్ రాజ్యాంగం కనుక విద్యార్థి సంఘాల కండువాలేసుకుని మరీ పోలీసులు దాడిచేశారు. యువకుల్ని బూటుకాళ్లతో తన్ని, పిడిగుద్దులు గుద్ది తీవ్రంగా గాయపరిచారు. రోడ్డుపై పడేసి కొట్టారు. ఇలా ఆటవిక ప్రవృత్తి మితిమీరుతున్న దశలో సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవటం శుభ పరిణామం.

# అమెరికా అమిత్ర వైఖరి

ఒకసారంటూ పొరపొచ్చాలు వచ్చాక ఎంత సన్నిహిత మిత్రుల మధ్యనైనా తిరిగి సాధారణ సంబంధాలు ఏర్పడటం అంత సులభం కాదు. ఫ్రాన్స్‌లో జరిగిన జీ--7 దేశాల శిఖరాగ్ర సదస్సు సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మధ్య బుధవారం జరిగిన ద్వైపాక్షిక సమావేశం తీరుతెన్నులు గమనిస్తే ఈ సంగతి సులభంగా అర్థమవుతుంది. ట్రంప్ గత 16 నెలలుగా అనుసరిస్తున్న అమిత్ర వైఖరి ఇందుకు కారణం. మిత్ర దేశాలని లేదు, ప్రత్యర్థి దేశాలని లేదు -- అందరినీ ఒకే గాటన కడుతూ, ఒక దేశాధినేతకు ఉండాల్సిన కనీస ఔచిత్యాన్ని మరిచి ఇష్టానుసారం మాట్లా డటం ఆయనకు అలవాటుగా మారింది. అంతేకాదు -- ఎడాపెడా అధిక సుంకాలు విధించటం, తమ సరుకుపై సుంకాలు తగ్గించాలని కోరడం వంటివి మన దేశాన్ని చీకాకు పరి చాయి. ఇలాంట చేదు అనుభవాలు ఎన్ని ఎదురైనా మన దేశం సంయమనం పాటించింది. నిజానికి మొన్న భారత నావికులు ముగ్గుర్ని హోర్ముజ్ జలసంధి వద్ద హత్య చేసిన ఉదంతంతోసహా ఈ 16 నెలల పొడవునా మన దేశం పరుషంగా మాట్లాడింది ఎప్పుడూ లేదు. నోబెల్ శాంతి బహుమతి యావలో భారత్--పాక్ యుద్ధాన్ని తానే ఆపాననీ, ఇద్ద రినీ తీవ్రంగా బెదిరించాననీ మాట్లాడినప్పుడు అందులో ఏమాత్రం నిజం లేదని మన దేశం చెప్పింది. ఆయన ఇలా డప్పుకొట్టుకుంటున్నప్పుడల్లా మొదట్లో ఖండిస్తూనేవచ్చింది. కానీ దీన్ని ఆయన ఒక అలవాటుగా మార్చుకున్నారని తేలాక మిన్నకుండి పోయింది. అయినా ట్రంప్‌లో ఆగ్రహావేశాలు తగ్గలేదని తాజా సమావేశం రుజువు చేసింది. మాటలకేం... ట్రంప్ చాలా మాట్లాడారు. 55 నిమిషాలపాటు సాగిన ఈ సమావేశం అనంతరం ‘మోదీ మంచిగా కనబడతారు. బాగుంటారు. దేవదూత. కానీ ‘కిల్లర్’. వాణిజ్య, వ్యాపార చర్చల్లో చాలా కఠినంగా, నిక్కచ్చిగా ఉంటారు’ అంటూ ప్రశంసలతో ముంచెత్తారు. మోదీ ప్రధానిగా ఉన్నంతకాలం ఎవరైనా భారత్‌వైపు కన్నెత్తి చూస్తే వాళ్ల అంతు చూస్తామని కూడా చెప్పారు. వాణిజ్య ఒప్పందం విషయంలో చాలా దగ్గరగా వచ్చేశామని కూడా అన్నారు. కానీ చేతలు చూస్తే అందుకు అనుగుణంగా లేవు. తన ఆధ్వర్యంలోని కమాండ్లలో ఒకటైన ఇండో--పసిఫిక్ కమాండ్‌కు ఆ పేరు పెట్టింది

# తెరపైకి మరో రెండు ఉద్యమాలు

**న్యూఢిల్లీ :** సుప్రీంకోర్టు న్యాయమూర్తి చేసిన కాక్రోచ్ వ్యాఖ్యల నుంచి పుట్టుకొచ్చిన కాక్రోచ్ జనతా పార్టీ ఇప్పుడు దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. మొన్నటి వరకు సోషల్ మీడియా వేదికగా ఉద్యమించిన సీజేపీ నీటి ప్రశ్నపత్రం లీకేజీ, విద్యా వ్యవస్థలో లోపల పై ప్రత్యక్ష ఆందోళన చేపట్టింది. ఏకంగా కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా లక్ష్యంగా ఢిల్లీలో జంతర్మంతర్ వద్ద నిరసనకు దిగింది. 20 రోజుల పైగా సాగిన ఉద్యమంతో విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఇదే స్ఫూర్తితో ఇప్పుడు మరో ఉద్యమం మొదలయ్యే అవకాశం కనిపిస్తుంది. ఇన్ స్టాగ్రామ్ లో అకస్మాత్తుగా పెరిగిన ఖీవబవతీలజీబితినీని ఊజీబిజీనీ ంనిటనీశ్రీజీని (ఖీఊం) యువత దృష్టిని ఆకర్షిస్తోంది. కుల ఆధారిత రిజర్వేషన్‌లో మార్పులు, మెరిట్, ఆర్థిక అవసరాల ఆధారంగా అవకాశాలు కావాలని కోరుతూ ఇది వేగంగా వ్యాపిస్తోంది. ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేదని స్పష్టం చేస్తూ, పౌరుల నేతృత్వం లోని ఉద్యమంగా తమను తాము రూపు దిద్దుకుంటోంది. ఇటీవలి విద్యార్థి నిరసనల (పరీక్షల లీక్‌లు వంటి సమస్యలపై) తర్వాత ఈ ఇన్ స్టాగ్రామ్ పేజీ ఫాలోయింగ్ అకస్మాత్తుగా పెరిగింది. కొన్ని గంటలు/రోజుల్లోనే లక్షల మంది ఫాలోవర్లను చేరుకోవడం వైరల్ అయింది. యూజర్ ప్రకారం 34 లక్షలకు పైగా ఫాలోవర్లు ఉన్నారు. ఇది ప్రధానంగా జెన్ జెడ్, సాధారణ కేటగిరీ విద్యార్థుల మధ్య చర్చను రేకెత్తించింది. "సమానత్వం, మెరిట్, న్యాయం" వంటి నినాదాలతో ఇది ఆన్‌లైన్‌లో వేగంగా వ్యాపిస్తోంది.ప్రస్తుత కుల ఆధారిత కోటాలను (విద్య, ప్రభుత్వ ఉద్యోగాల్లో) సమీక్షించాలని లేదా తొలగించాలని కోరుతూ, మెరిట్, నైపుణ్యం, ఆర్థిక అవసరాల ఆధారంగా అవకాశాలు కావాలని వాదిస్తోంది. కులం బదులు నిజమైన పేదరికం ఆధారంగా సహాయం, అధికారిక ఫారమ్‌లలో కుల ప్రకటనలు తగ్గించడం వంటి అంశాలు ముందుకు వస్తున్నాయి. ఒక తరం/కుటుంబానికి పరిమితం చేయడం లేదా క్రీమీ లేయర్‌ను మరింత కఠినంగా అమలు చేయడం వంటి సంస్కరణలు కూడా చర్చలో ఉన్నాయి.విద్యా అవకాశాల్లో అసమాన కట్-ఆఫ్‌లు, క్రీమీ లేయర్ సమస్యలు, కులం ఇంకా అధికారికంగా కొనసాగడం వంటి అంశాలపై యువతలో నిరాశ కనిపిస్తోంది. సోషల్ మీడియా ద్వారా



త్వరగా వ్యాపించే సామర్థ్యం, రాజకీయ పార్టీల నుంచి దూరంగా ఉండాలనే ప్రకటన దీనికి ప్రాచుర్యం తెచ్చాయి. అయితే ఇలాంటి ఆన్‌లైన్ ఉద్యమాలు తరచూ భావోద్వేగంతో పెరుగుతాయి. నిజమైన సామాజిక మార్పుకు ఆఫ్‌లైన్ చర్చలు, విస్తృత సంప్రదింపులు అవసరం. రిజర్వేషన్ కుల స్పృహను కొనసాగిస్తుందని, మెరిట్‌ను బలహీనపరుస్తుందని, ఆర్థికంగా బాగా ఉన్నవారికి కూడా ప్రయోజనం చేకూరుస్తుందని అంటారు. ఆర్థిక ఆధారిత వ్యవస్థ మరింత సమానమని వాదిస్తున్నారు 1950ల నాటి వ్యవస్థను సమీక్షించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇదే సమయంలో చారిత్రక అన్యాయాలు, నేటికీ కొనసాగుతున్న వివక్ష, ప్రాతినిధ్య అవసరం వంటి కారణాలతో రిజర్వేషన్ అవసరమన్న వాదన ఉంది. రిజరేషన్లు అకస్మాత్తుగా తొలగిస్తే అసమానతలు పెరగవచ్చని పేర్కొన్నారు. కులం ఆధారిత సమస్యలు పూర్తిగా అంతం కాలేదనే వాదన ఉంది. ఇంకోవైపు రెండు వైపులా చెల్లుబాటు అయ్యే అంశాలు ఉన్నాయి. రిజర్వేషన్ లక్ష్యం సామాజిక న్యాయం, కానీ అమలులో సమస్యలు, కాలక్రమేణా మార్పుల అవసరం. ఇలాంటి ఉద్యమాలు రాజకీయాల్లోకి లాగబడే ప్రమాదం ఉంది. రాజ్యాంగ సవరణలు, న్యాయస్థానాల పరిశీలన, విస్తృత సామాజిక సమ్మతి లేకుండా పెద్ద మార్పులు కష్టం. ఆర్థిక ప్రమాణాలను బలోపేతం చేయడం, విద్యా నాణ్యతను పెంచడం, క్రీమీ లేయర్‌ను సమర్థవంతంగా అమలు చేయడం వంటి మధ్యమార్గాలు ఎక్కువ చర్చనీయాంశాలు కావచ్చు.ఆర్ హెచ్ ఏ సోషల్ మీడియా ద్వారా యువతలోని నిరాశను ప్రతిబింబిస్తోంది. ఇది రిజర్వేషన్ విధానం గురించి తాజా చర్చను రేకెత్తించింది. అయితే నిజమైన పరిష్కారం ఒక పక్షం వాదనలపై కాకుండా, డేటా, సామాజిక వాస్తవాలు, రాజ్యాంగ సూత్రాల ఆధారంగా సమతుల్యమైన సంస్కరణల్లో ఉంటుంది.

# లీగల్ నోటీసులతో సరి...

**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మధ్య సాగుతున్న ప్రత్యక్ష పోరు సరికొత్త మలుపులు తిరుగుతోంది. ఇంటర్మీడియట్ మార్కుల వివాదంతో ముడిపడిన గ్లోబ్ఎరీనా సంస్థ కేటీఆర్‌దేనని, అది ఆయన బినామీ కంపెనీ అని సీఎం రేవంత్ రెడ్డి చేసిన సంచలన ఆరోపణలపై కేటీఆర్ మరోసారి లీగల్ నోటీసు అస్త్రాన్ని ప్రయోగించారు. 48 గంటల్లో బేషరతుగా క్షమాపణ చెప్పకపోతే తీవ్ర పరిణామాలు ఉంటా యని హెచ్చరించారు. అయితే, రేవంత్ రెడ్డి విసురుతున్న తీవ్రమైన రాజకీయ ఆరోపణలను కేటీఆర్ మైదానంలో రాజకీయంగా తిప్పికొట్టకుండా, పదే పదే న్యాయస్థానాలు ,లీగల్ నోటీసుల వెనుక దాక్కుంటున్నారనే చర్చ తెలంగాణ రాజకీయ వర్గాల్లో తీవ్రంగా సాగుతోంది.గతాన్ని పరిశీలిస్తే కేటీఆర్ ఈ తరహా లీగల్ రూట్‌ను ఎంచుకోవడం ఇదే మొదటిసారి కాదు. గతంలో పీసీసీ చీఫ్‌గా ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి వైట్ ఛాలెంజ్ విసిరినప్పుడు , డ్రగ్స్ వ్యవహారంలో కేటీఆర్‌ను లక్ష్యంగా చేసుకున్నప్పుడు కూడా ఆయన రాజకీయ సభల్లో రేవంత్‌ను గట్టిగా దెబ్బతీయడం కంటే కోర్టుల్లో కేసులు వేయడానికే ప్రాధాన్యత ఇచ్చారు. ఫోన్ ట్యాపింగ్ వివాదం, బావమరిది ఫామ్‌హౌస్ రచ్చ, ఫార్ములా-ఈ రేస్ లీగల్ ప్రాసెస్, ఫోన్ ట్యాపింగ్ ఆరోపణల సమయంలోనూ పదుల సంఖ్యలో నాయకులకు లీగల్ నోటీసులు పంపారు. ఒక నాయకుడిగా తన ఇమేజ్‌ను కాపాడుకోవడానికి ఇది చట్టపరంగా సరైన మార్గమే అయినప్పటికీ, ప్రజాక్షేత్రంలో మాత్రం ఇది ఒక రకమైన రక్షణత్మక శైలి గా కనిపిస్తోంది.రాజకీయాల్లో ఆరోపణలు వచ్చినప్పుడు ప్రజా క్షేత్రంలోనే వాటిని ఖండించాలి. రేవంత్ రెడ్డి ప్రజాదరణ పొందిన మాస్ లీడర్ శైలిలో ఘాటైన భాషతో, మీడియా వేదికలపై బహిరంగ దాడి చేస్తుంటే, కేటీఆర్ కూడా తన పద్ధతిలో కౌంటర్ ఇస్తున్నపటికీ అదనంగా కార్పొరేట్ పద్ధతిలో లీగల్ నోటీసుల కాగితాలను ముందుకు తెస్తున్నారు. రేవంత్ చేసే ప్రతి ఆరోపణకు మైక్





ముందుకు వచ్చి గంటల తరబడి ఆధారాలతో కౌంటర్ ఇవ్వకుండా, కేవలం లీగల్ టీమ్‌తో నోటీసులు పంపడం వల్ల.. కేటీఆర్ దగ్గర రాజకీయంగా రేవంత్‌ను ఢీకొట్టే కంటెంట్ లేదా పవర్ లేదా అనే సందేహం సామాన్య ప్రజల్లోకి వెళ్తోంది. ప్రజాస్వామ్యంలో కోర్టు నోటీసుల కంటే ప్రజా కోర్టులోనే నిజానిజాలు తేలాలనేది మెజారిటీ ఓటర్ల భావన. ఈ లీగల్ నోటీసుల స్ట్రాటజీ వల్ల రేవంత్ రెడ్డికి రాజకీయంగా మరింత మేలు జరుగుతోందనేది రాజకీయ విశ్లేషకుల అంచనా. కేటీఆర్ నోటీస్ ఇవ్వగానే.. నేను దేనికైనా సిద్ధం, విచారణ జరిపిస్తాం అని రేవంత్ రెడ్డి ఆ ఆరోపణలను మరింత గట్టిగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. ఫలితంగా, గ్లోబ్ఎరీనా లేదా ఇతర ఆరోపణలు మీడియాలో రోజుల తరబడి నానుతూ, కేటీఆర్‌కు ప్రతికూల ప్రచారంగా మారుతున్నాయి. ఒక రకంగా కేటీఆర్ పంపే నోటీసులే రేవంత్ రెడ్డి ఆరోపణలకు మరింత పబ్లిసిటీ తెచ్చిపెడుతున్నా యనే సత్యాన్ని బీఆర్ఎస్ వ్యూహకర్తలు గుర్తించలేకపోతు న్నారనే విమర్శలు ఉన్నాయి.మాజీ మంత్రిగా, ఒక సమర్థవంతమైన పాలకుడిగా ఐటీ రంగాన్ని నడిపిన కేటీఆర్.. చట్టపరమైన ప్రక్రియల ద్వారా తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాలనుకోవడం సాంకేతికంగా సరికావచ్చు. కానీ, తెలంగాణ వంటి హై-ఓల్టేజ్ రాజకీయాలు నడిచే రాష్ట్రంలో కార్పొరేట్ తరహా లీగల్ బెదిరింపులు పాలిటిక్స్‌లో పనిచేయవు. శత్రువు విసిరిన బాణాన్ని చట్టంతో కాకుండా, అంతకంటే పవర్ ఫుల్ పొలిటికల్ అస్త్రంతో తిప్పికొట్టినప్పుడే కేడర్‌లో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. రేవంత్ రెడ్డి లేవనెత్తుతున్న ప్రతి అంశంపై సభలు, సమావేశాలు పెట్టి ఆధారాలతో ప్రజాక్షేత్రంలోనే ఎండగట్టకపోతే.. ఆయనకు రాజకీయంగా రేవంత్‌ను ఎదుర్కొనే సత్తా తగ్గుతోందనే ప్రచారం నిజమేనని ప్రజలు నమ్మే ప్రమాదం ఉందని ఎక్కువ మంది భావిస్తున్నారు.

# గ్రాస్ రూట్‌కు దూరంగా కవిత...

**హైదరాబాద్ :** మొగుడు కొట్టినందుకు కాదు తోటికోడలు నవ్వినందుకే నే ఏడుస్తున్నా" అనే నానుడి తెలంగాణ రాజకీయాల్లో అచ్చం సరిపోతుంది. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చేసిన విమర్శలు విన్నప్పుడు ప్రతి ఒక్కరికీ ఇదే నిజమనిపిస్తుంది. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ భవిష్యత్తు గురించి, లాభనష్టాల గురించి లోతుగా లెక్కలు వేసుకున్న తర్వాతే కేటీఆర్ విద్యార్థులతో కలిసి ధర్నాలో పాల్గొన్నారు. కానీ కవిత మాత్రం ఆ మాత్రం ధైర్యం కూడా చేయలేకపోయారు. దాదాపు నెలరోజులుగా ఢిల్లీలో విద్యార్థులు తీవ్రమైన ఆందోళనలు చేస్తున్నా, ఆ పోరాటాలు ఎంతో ఉద్రిక్తంగా మారినా ఆమె ఎప్పుడూ మొక్కుబడిగా స్పందించారే తప్ప విద్యార్థులకు నిజమైన అండగా నిలబడే ప్రయత్నం ఎన్నడూ చేయలేదుఢిల్లీలో విద్యార్థుల ఆందోళనలు పూర్తిగా ముగిసిన తర్వాత మీడియా ముందుకు వచ్చి తాపీగా మాట్లాడడం ఆమె వైఫల్యానికి నిదర్శనం. ఆ సమయంలో ఊరుకుంటే బాగుండేది కానీ ఆమె అనవసరమైన విమర్శలకు దిగారు. సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ మంత్రులు విద్యార్థులతో కలిసి శనివారం సాయంత్రం భారీ ర్యాలీలో పాల్గొనడాన్ని ఆమె తీవ్రంగా తప్పుపట్టారు. సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థుల విజయాన్ని స్వయంగా తన ఖాతాలో వేసుకున్నారని ఎద్దేవా చేశారు. తమ ప్రభుత్వాన్ని కూడా విద్యార్థులు ఎక్కడ ప్రశ్నిస్తారో అనే భయంతోనే రేవంత్ రెడ్డి ఈ కొత్త నాటకాలు ఆడుతున్నారని ఆమె ఆరోపించారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి పోరాటాలు చేయకుండా కేవలం మాటలతో కాలక్షేపం చేసే నాయకులకు ఇటువంటి విమర్శలు చేయడం పరిపాటిగా మారింది.కాంగ్రెస్ పార్టీకి మొదట్నుంచీ విద్యార్థుల విషయంలో స్పష్టమైన వైఖరి ఉంది. ఆ పార్టీ ఎలాంటి ఉద్దేశ్యాలు కలిగి ఉన్నప్పటికీ ఈ ఆందోళనలకు బహిరంగంగానే తన సంఘీభావం తెలిపింది. పార్లమెంటు లోపల, బయట విద్యార్థుల తరపున గట్టిగా పోరాడింది. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ముఖ్యమంత్రులు, మంత్రులు, ఆ పార్టీ సీనియర్ నేతలు అందరూ విద్యార్థులకు మద్దతుగా ఆందోళనలు నిర్వహించారు. అలాగే సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు కూడా ప్రత్యక్షంగా నిరసనల్లో పాల్గొన్నారు. కనుక విద్యార్థుల ఆందోళనలలో కాంగ్రెస్ పార్టీ కూడా ఒక భాగస్వామి అని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. కష్టకాలంలో విద్యార్థులకు అండగా ఉన్న పార్టీని ప్రశ్నించే నైతిక హక్కు కేవలం ప్రజలకోసం పోరాడే వారికే ఉంటుంది.ఈ సుదీర్ఘ ఆందోళనలకు పూర్తిగా దూరంగా ఉండిపోయిన కల్వకుంట్ల కవిత, విద్యార్థులకు ప్రత్యక్షంగానూ పరోక్షంగానూ అండగా నిలబడిన కాంగ్రెస్ పార్టీని, సీఎం రేవంత్ రెడ్డిని ఆక్షేపించడం చూస్తే అసలు విషయం అర్థమవుతుంది. ఈ రాజకీయ క్రెడిట్ అంతా తనకు దక్కలేదు, కేవలం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీకి మాత్రమే దక్కిందనే తీవ్రమైన బాధతోనే ఆమె ఈవిధంగా మాట్లాడినట్లు స్పష్టంగా అనిపిస్తుంది. ప్రజల సమస్యల కంటే రాజకీయ లబ్ధి, క్రెడిట్ కోసమే బీఆర్ఎస్ నాయకులు పాకులాడుతున్నారనే విమర్శలకు ఈ ఘటన మరో ఉదాహరణగా నిలిచింది. కష్టపడి పనిచేసే వారికే ఫలితం దక్కుతుందనే కనీస సత్యాన్ని గ్రహించలేక కవిత ఇలాంటి విమర్శలు చేయడం ద్వారా తన రాజకీయ అపరిపక్వతను మరోసారి బయటపెట్టుకున్నారు.సొంత పార్టీ నాయకులు సైతం క్షేత్రస్థాయిలో ప్రజల్లో ఉంటుంటే, అధ్యక్షురాలి హోదాలో ఉన్న కవిత మాత్రం కేవలం మాటల గారడీకి పరిమితం కావడం తెలంగాణ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుడానికి ఇతరులపై బురదజల్లే సంస్కృతిని బీఆర్ఎస్ నాయకులు ఇప్పటికైనా మార్చుకోవాలి.

## వైసీపీ సీనియర్లలో అసంతృప్తులు

**నెల్లూరు :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎటు వెళ్తుందో తెలియడం లేదు. ఆ పార్టీ సీనియర్లలో ఆందోళన అదే. ప్రజా పోరాటాలు చేయడం లేదు. ప్రజా ఆందోళనలు నిర్వహించడం లేదు.. జాతీయస్థాయిలో జరుగుతున్న పెద్ద ఉద్యమాలకు మద్దతు తెలపడం లేదు. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు చుట్టూ వివాదాలు, కేసులు నడుస్తున్నాయి. అలాగని గత ప్రభుత్వ హయాంలో జరిగిన కేసులు కావు. ఇందులో నేరుగా కూటమి ప్రభుత్వం కలుగజేసుకోవడం లేదు. కానీ ఒక్క వైసీపీ నేతపై కేసు నమోదు అవుతుంది. అరెస్టుల పర్వం నడుస్తోంది. దీనిపైనే వైసీపీలో సీనియర్లు ఆందోళన చెందుతున్నారు. వ్యక్తిగత వ్యవహార శైలితో పార్టీని కొంతమంది నేతలు డ్యామేజ్ చేస్తున్నారన్న ఆందోళన వారిలో కనిపిస్తోంది. ఇది పార్టీ పై ప్రతికూలత చూపుతోందన్న ఆవేదన సీనియర్లలో ఉంది. ఇన్ని రోజులు అధినేత జగన్మోహన్ రెడ్డి ఏం చేసినా ఊరుకున్నామని.. ఇకనుంచి ఊరుకోబోమని వారు చెబుతున్నారు. హెచ్చరించినంత పని చేస్తున్నారు.కొద్ది రోజుల కిందట సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. పార్టీలోనే పవర్ఫుల్ నేత ఆయన. మరి ఎందుకు ఆ స్థాయిలో మాట్లాడడం లేదు అని రిపోర్టర్ ప్రశ్నించేసరికి పెద్దిరెడ్డి వింత సమాధానం చెప్పారు. తమ పార్టీలో జరుగుతున్న పరిణామాలపై ఆవేదనతో సంకేతాలు ఇచ్చారు. రాజకీయాల్లో హుందాతనం ఉండాలని.. తాను అటువంటిదే కోరుకుంటానని.. తమ పార్టీ నేత అంబటి రాంబాబు లా మాట్లాడను అంటూ చురకలు అంటించారు. అయితే అది అంబటి రాంబాబు నువ్వు ఉద్దేశించింది కాదు. తెర వెనుక జగన్ వైఖరిని తప్పు పట్టడమే దాని ముఖ్య ఉద్దేశం. ఒక్క పెద్దిరెడ్డి మాత్రమే కాదు బొత్స సత్యనారాయణ, ధర్మాన ప్రసాదరావు లాంటి సీనియర్ నేతలు వైసీపీలో అనవసర వ్యాఖ్యలు చేసే నాయకుల వైఖరిని తప్పుపడుతున్నట్లు తెలుస్తోంది.మొన్నటి వరకు కూటమి ప్రభుత్వం పాత కేసులను తెరపైకి తెచ్చి వెంటాడింది అని వైసిపి ఆరోపించింది. కానీ ఇప్పుడు ఒక్కో నేత అరెస్టు తీరు చూస్తే మాత్రం భిన్నంగా ఉంది. కేసులు నమోదు కావడం వెనుక చూస్తుంటే వ్యక్తిగత వ్యవహార శైలి కనిపిస్తోంది. మాజీ మంత్రి అప్పలరాజు వ్యవహరించిన తీరుతో ఇబ్బందికర పరిస్థితులు ఎదురయ్యాయి. తన కుమారుడు బైక్ రైటింగ్ కారణంగా ఓ మనిషి ప్రమాదానికి గురయ్యారు. కానీ అది తన కొడుకు మెడకు చుట్టుకోకుండా మరో వ్యక్తిని బలిపశువు చేయడానికి చూశారు. దానిని కూడా సక్రమంగా హ్యాండిల్ చేయలేకపోయారు. చివరకు ఆయన అరెస్టు కూడా జరిగిపోయింది. పార్టీకి డ్యామేజ్ మిగిల్చింది. తమ్మినేని సీతారాం గురించి అయితే చెప్పనవసరం లేదు. స్పీకర్ గా ఉంటూనే ఒక భూమి యజమాని బతికుండగానే ఆయన వారసుల పేరుతో నకిలీ ధ్రుపత్రాలు సృష్టించి.. తన కుమారుడి పేరుతో నాలుగు కోట్ల విలువైన భూమిని రాయించుకున్నారు.. సామాన్యులు సైతం దీనిని తప్పుపడుతున్నారు.తాజాగా మాజీ మంత్రి జోగి రమేష్ ఫ్యామిలీ కేసుల బారిన పడింది. జోగి రమేష్ తో పాటు ఆయన కుటుంబ సభ్యులు 11 మందిపై కోడలు మేఘన పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదనపు కట్నం, గృహహింస, హత్యాయత్నం వంటి ఆరోపణలు చేస్తూ ఆ ఫిర్యాదుల్లో పేర్కొన్నారు. దీంతో జోగి రమేష్ ఫ్యామిలీ కేసుల బారిన పడింది. వీటిని రాజకీయ కక్ష్యలో చూపించే ప్రయత్నం జరుగుతోంది. కానీ ఇది వ్యక్తిగత కేసులు అన్నది ప్రజలకు తెలుసు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రజా పోరాటాలు చెయ్యకపోగా ఇలా వ్యక్తిగత వైఖరితో పార్టీని డ్యామేజ్ చేస్తున్నారు అనేది సీనియర్ల అభిప్రాయం. అంతకుమించి జగన్ వారిని వెనుకేసుకు రావడం పై కూడా పార్టీలో భిన్న స్వరం వినిపిస్తోంది. ఇక తేల్చుకోవాల్సింది జగన్మోహన్ రెడ్డి మాత్రమే.

## ఫ్లై ఓవర్ల కింద విద్యుద్ సబ్ స్టేషన్లు

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో ఫ్లై ఓవర్స్ కింద ఉన్న ఖాళీ స్థలాలలో సబ్ స్టేషన్ నిర్మాణాలను చేపట్టనున్నట్లు టీజీఎస్పీడీసీఎల్ ఛైర్మన్ ఱ మేనేజింగ్ డైరెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ఎస్పీడీసీఎల్ ఇంజనీర్లు ఈ వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. హైదరాబాద్ వీఎస్టీ స్టీల్ బ్రిడ్జ్ కింద ఏర్పాటు చేయనున్న సబ్ స్టేషన్ స్థలాన్ని విద్యుత్ శాఖ అధికారులతో కలిసి ఛైర్మెన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఫ్లై ఓవర్స్ స్ట్రక్చర్ కు ఎలాంటి హాని కలుగకుండా సబ్ స్టేషన్ నిర్మాణం చేపడుతామన్నారు. వీటి నిర్మాణాల వల్ల ఉన్న సబ్ స్టేషన్ లపై లోడ్ తగ్గడంతో పాటు , కొత్త కనెక్షన్ లకు ఉపయోగకరంగా ఉంటాయన్నారు. నగరంలో ఐదు చోట్ల ఫ్లై ఓవర్ కింద స్థలాలను గుర్తించామని , త్వరలో అక్కడ సబ్ స్టేషన్ నిర్మాణం చేపడతామని ఆయన వివరించారు.

## కుత్బుల్లాపూర్ లో చైన్ స్నాచింగ్

**మేడ్చల్** కుత్బుల్లాపూర్ లో చైన్ స్నాచింగ్ జరిగింది. స్నాచర్ ఒక వృద్ధురాలి మెడలో నుంచి మూడు తులాల చైన్ లాక్కెళ్లాడు. పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిగిలోని హెచ్ఏఎల్ కాలనీ లో చైన్ స్నాచింగ్ జరిగింది. ఇంటిముందు కూర్చున్న వృద్ధురాలు వెంకమ్మ(80) మెడలో నుండి 3తులాల గొలుసునుదుండగుడు లాక్కెళ్లాడు. కాలనీ వాసులు చైన్ స్నాచర్ ను వెంబడించి పట్టుకుని దేహశుద్ధి చేసారు. చైన్ స్నాచింగ్ చేసిన బైక్ ను వదిలి కాలనీవాసుల నుండి నిందితుడు తప్పించుకు పారిపోయాడు. ..

## దేశంలోనే స్కూళ్ల ఫీజుల్లో హై'డర్' బాద్

**హైద్రాబాద్ :** హైదరాబాద్‌లో ప్రైవేట్ పాఠశాలల ఫీజుల మోత మోగుతోంది. ఎలాంటి నిబంధనలు లేకుండా పాఠశాలలు 40 శాతం నుంచి 100 శాతం వరకు ఫీజులను పెంచుతుండటంతో తల్లిదండ్రులు తీవ్ర ఆర్థిక ఒత్తిడికి గురవుతున్నారు. ఫీజుల పెంపుపై దేశవ్యాప్తంగా అత్యధిక ఫిర్యాదులు హైదరాబాద్ నుంచే వస్తున్నట్లు తెలిపింది. గృహ రుణ ఈఎంఐలతో సమానంగా మారుతున్న స్కూల్ ఫీజుల వల్ల విద్య మధ్యతరగతికి భారంగా మారుతోందని, ప్రభుత్వ పాఠశాలల ప్రమాణాలు పెంచితేనే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని విద్యా నిపుణులు సూచిస్తున్నారు.ఒకప్పుడు విద్య అంటే జ్ఞాన దానం.. నేడు విద్య అంటే లాభసాటి వ్యాపారం. ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు చదువును ఒక సేవగా కాకుండా.. లాభాలు తెచ్చిపెట్టే వ్యాపారంగా మార్చేశాయి. ఫీజుల మోత, డొనేషన్ల బాదుడు, పుస్తకాలు-యూనిఫాంల పేరుతో తల్లిదండ్రుల జేబులకు చిల్లులు పెడుతూ అడ్డగోలుగా దోచుకుంటున్నాయి. దేశవ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలల ఫీజులు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో.. ఫీజులకి సంబంధించిన ఫిర్యాదులలో హైదరాబాద్ దేశంలోని అగ్రశ్రేణి నగరాలలో ఒకటిగా నిలిచింది. ఇతర మెట్రో నగరాలలో ఫీజుల పెరుగుదల సాధారణంగా 10 నుంచి 30 శాతం వరకు ఉండగా.. హైదరాబాద్‌లో మాత్రం ఎలాంటి నిబంధనలు లేకపోవడం వల్ల కొన్ని ప్రైవేటు స్కూళ్లు ఏకంగా 40 నుంచి 50 శాతం మేర, కొన్ని సందర్భాల్లో 100 శాతం వరకు ఫీజులను పెంచుతున్నాయని ఇండియన్ వెబ్ ఆఫ్ పేరెంట్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు అనుభా సహాయ్ వెల్లడించారు. హైదరాబాద్‌లోని మెజారిటీ తల్లిదండ్రుల నుంచే తమకు అత్యధిక ఫిర్యాదులు అందుతున్నాయని, బెంగళూరు రెండో స్థానంలో ఉందని ఆమె తెలిపారు.చాలా కుటుంబాలకు పాఠశాల విద్య ఖర్చులు హోమ్ లోన్ ఈఎంఐలను తలపించేలా భారంగా మారుతున్నాయన్నారు. ఇటీవల కెనడా నుంచి నగరానికి తిరిగి వచ్చిన ఓ మహిళ మాట్లాడుతూ.. తన ఏడేళ్ల కూతురి స్కూల్ ఫీజు గురించి ఆశ్చర్యకర విషయాలు వెల్లడించారు. ట్రాన్స్‌పోర్టుతో కలుపుకొని ఏడాదికి రూ. 3 లక్షలకు పైగా చెల్లిస్తున్నట్లు తెలిపారు. తమ ఇంటి లోన్ ఈఎంఐ రూ. 40 వేలు ఉంటే, కూతురి స్కూల్ నెలకు ఫీజు రూ. 22 వేల వరకు ఉందని, 10 ఏళ్ల క్రితంతో పోలిస్తే ఫీజులు ఇంతరా పెరిగిపోవటం తనను ఆశ్చర్యపరిచిందని ఆమె వెల్లడించారు. ఫీజులు విపరీతంగా ఉండటం వల్లే తాము కేంబ్రిడ్జ్ సిలబస్ బదులుగా సీబీఎస్ఈని ఎంచుకోవాల్సి వచ్చిందని చెప్పారు.తమ పిల్లల ఫీజులను ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం ఒక్కసారిగా భారీగా పెంచేసిందని పేట్‌బషీరాబాద్‌కు చెందిన మరో మహిళ వాపోయారు. గతేడాది ప్రైమరీ చదువుతున్న ఇద్దరు పిల్లలకు వరుసగా రూ. 23 వేలు, రూ. 22 వేలు చెల్లిస్తే.. ఈ ఏడాది ఆ ఫీజులు రూ. 40 వేలు, రూ. 58 వేలకు పెంచినట్లు తెలిపారు. రసీదుల ఆధారంగా ఒకరి ఫీజు సుమారు 74 శాతం పెరిగితే.. మరో అబ్బాయికి ఏకంగా 164 శాతం పెరిగిందని దీనివల్ల తాము తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని తెలిపారు.ఈ రకమైన ధోరణి కారణంగా విద్య అప్పర్ మిడిల్ క్లాస్ మినహా ఇతరులకు అందని ద్రాక్షలా మారుతోందని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, విద్యావేత్త ఆకునూరి మురళి ఆందోళన వ్యక్తం చేశారు. కొద్ది కుటుంబాలు తమ నెలవారీ ఆదాయంలో 50 శాతాన్ని స్కూల్ ఫీజులకే ఖర్చు చేస్తున్నాయని, మంచి ప్రైవేట్ పాఠశాలల్లో చదివించాలనే ఉద్దేశంతో గిగ్ కార్మికులు కూడా రెట్టింపు కష్టపడి సంపాదిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ, కేంద్ర ప్రభుత్వాలు విద్యకు తక్కువ బడ్జెట్‌ను కేటాయిస్తున్నాయని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తే ప్రజలు ప్రైవేట్ స్కూళ్ల వైపు వెళ్లాల్సిన అవసరం ఉండదని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణ విద్యా కమిషన్ సూచనలు అమలవకపోవటం దురదృష్టకరమని అన్నారు.

## అనర్హులకు డబుల్ బెడ్ రూములు ఇస్తున్నారు

### కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**హైదరాబాద్ :** డబుల్ బెడ్ రూంలు నిరుపేదలకు ఇవ్వకుండా మంత్రుల కలెక్టర్ల అనుచరులను ఇవ్వడంపై కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మండిపడ్డారు. దేశంలో ప్రజలను నిత్యం మోసం చేసే పార్టీనే కాంగ్రెస్ పార్టీ అని ఆరోపించారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ డబుల్ బెడ్ రూం ఇండ్ల పంపిణీలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇష్టరాజ్యానికి పాల్పడుతోంది. ఖైతలాపూర్ లో కేసీఆర్ ప్రభుత్వంలో 145 డబుల్ బెడ్ రూం ఇండ్లను నిర్మించారు.నాలా పక్కన జీవిస్తున్న అమృత్ నగర్ తండా వాసులకు ఇవ్వాలని డిమాండ్ చేశాం. నిరుపేదలై విలేకరులకు ఇండ్లు ఇవ్వాలని కలెక్టర్ కి వినతిపత్రం అందించాం. హౌసింగ్ బోర్డు వీసీ తరుపున ఒకరికి డబుల్ బెడ్ ఇచ్చారు. హైదరాబాద్ రంగారెడ్డి కలెక్టర్ తరుపున మరొకరికి డబుల్ బెడ్ రూం. ఖమ్మం లో నివసిస్తున్న మహిళకు కూకట్ పల్లి లో డబుల్ బెడ్ రూం ఇచ్చారని అన్నారు.

ఎండోన్మెంట్ కమిషనర్ తరుపున మరొకరికి డబుల్ బెడ్ ఇచ్చారు. కుత్బుల్లాపూర్ రెవిన్యూ డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్న ప్రత్యూషకి డబుల్ బెడ్ రూం. పొన్నం ప్రభాకర్ పైరవీతో నరేష్ కుమార్ అనే వ్యక్తికి డబుల్ బెడ్ రూం ఇచ్చారు. మాజీ పిసిసి అధ్యక్షుడు డి శ్రీనివాస్ అల్లుడు శైలజ పేరుమీద మరొకరికి డబుల్ బెడ్ రూం, మంత్రులు కలెక్టర్లు లెటర్లు రాయడం డబుల్ బెడ్ రూములు కేటాయించడం ఇదేనా ప్రజా పాలన. కూకట్ పల్లి నిరుపేద ప్రజలకు డబుల్ బెడ్ రూం ఇవ్వాలని కేసీఆర్ ప్రభుత్వం ఇండ్లు కట్టింది.కనీస నిబంధనలు పాటించడం లేదు. ఎవరికి పడితే వారికి ఇష్టం వచ్చినట్లు అలాట్మెంట్ ఇస్తున్నారు..డబుల్ బెడ్ రూం ఇండ్లకోసం ఎలాంటి అప్లికేషన్ పెట్టుకొని వ్యక్తులకు కాంగ్రెస్ మంత్రులు ఇండ్లు ఇస్తున్నారు. అక్రమంగా లోపాయికారి తనంతో డబ్బులు గుంజుతూ పైరవీ లేఖలతో అమ్ముకుంటున్నారు.హైదరాబాద్ నగర ప్రజలకు లక్ష డబుల్ బెడ్ రూం ఇస్తామని ప్రజలను మోసం చేస్తున్నారు.అప్లికేషన్ పేరుమీద 10 వేల రూపాయలు కట్టించుకొని ప్రజలను మోసం చేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం. అరులక్షల రూపాయలు కట్టితే ఇండ్లు కేటాయేస్తం అంటున్నారు. నిరుపేదలు అరులక్షల రూపాయలు కట్టుకొనే స్థోమత ఉంటుందా అని ప్రశ్నించారు. కెసిఆర్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూంలు కట్టించి ఒక్క రూపాయ తీసుకోకుంటా నిరుపేదలను ఇండ్లు అందించాం. మేడ్చల్ కలెక్టర్ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నిపక్షపాతంగా పనిచేస్తున్నారు. కాంగ్రెస్ ,బీజేపీ పార్టీలు ఒక్కరు కూడా డబుల్ బెడ్ రూం ఇండ్ల అవినీతిపై మాట్లాడారు. కాంగ్రెస్ మంత్రులు ఇష్టం వచ్చిన వాళ్లకు ఇండ్లను ఇస్తే హైకోర్టుని ఆశ్రయిస్తామని అయన అన్నారు.

## కేంద్ర మంత్రిగా దగ్గుబాటి పేరు...

**న్యూఢిల్లీ :** కేంద్ర విద్యా శాఖ మంత్రిగా ఉన్న ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. విద్యావ్యవస్థలో వైఫల్యాలకు నైతిక బాధ్యత వహిస్తూ ఆయన రాజీనామా చేశారు. ఇందులో యాదృచ్ఛికం ఏంటంటే.. స్వతహాగా విద్యార్థి నాయకుడిగా ఉండేవారు ధర్మేంద్ర ప్రధాన్. ఇప్పుడు అదే విద్యార్థి లోకం ఆందోళనల ఫలితంగా పదవికి దూరమయ్యారు. ఈ విషయాన్ని పక్కన పెడితే ఇప్పుడు తదుపరి కేంద్ర విద్యా శాఖ మంత్రి ఎవరు అనే చర్చ బలంగా నడుస్తోంది. అయితే ఈసారి సమర్థులకు అవకాశం ఇవ్వాలని ప్రధాని నరేంద్ర మోడీ భావిస్తున్నారు. క్యాబినెట్లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఇవ్వాలని చూస్తున్నారు. అందులో భాగంగా ఏపీ నుంచి ఈసారి అవకాశం ఉంటుంది అనేది ప్రధానంగా జరుగుతున్న చర్చ. రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. గతంలో ఆమె క్యాబినెట్లో పనిచేసిన అనుభవం ఉండడంతో ఆమె వైపు మోది మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది.నీట్ ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారంతో కేంద్ర ప్రభుత్వం ఇరకాటంలో పడింది. డ్యామేజ్ కంట్రోల్లో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ సైతం స్పందించారు. పేపర్ లీకేజీ ఘటనపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై విచారం వ్యక్తం చేయడంతో పాటు పారదర్శకంగా ఇకనుంచి వ్యవహరిస్తామని కూడా చెప్పుకొచ్చారు. మరోవైపు జనతా కాక్రోచ్ ఉద్యమంతో దేశ అంతర్గత భద్రతకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉంది. ఉద్యమం పక్కదారి పట్టి ఛాన్స్ అధికంగా ఉంది. ఈ ప్రమాదాన్ని ముందుగానే గుర్తించింది కేంద్ర ప్రభుత్వం. అందుకే విద్యా శాఖ మంత్రిగా ఉన్న ధర్మేంద్ర ప్రధాన్ తో రాజీనామా చేయించింది. అయితే తదుపరిగా ఈ బాధ్యతలు ఎవరు తీసుకుంటారు అనే ప్రశ్న వినిపించింది. అయితే ఆ అవకాశం ఏపీకి చెందిన మహిళ ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరికి దక్కుతుందన్న ప్రచారం జోరుగా సాగుతోంది. మూడోసారి ఎంపీ అయ్యారు దగ్గుబాటి పురందేశ్వరి. తెలుగుదేశం పార్టీ నాయకత్వంతో విభేదించి.. భర్త వెంకటేశ్వరరావు తో కలిసి పురందేశ్వరి 2004 ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ పార్టీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. 2009లో రెండోసారి పోటీ చేసి గెలిచారు. మన్మోహన్ సింగ్ ప్రభుత్వంలో కేంద్రమంత్రి పదవి చేపట్టారు. సమర్థవంతమైన నేతగా జాతీయస్థాయిలో గుర్తింపు పొందారు. 2014 ఎన్నికల కు ముందు అనూహ్యంగా భారతీయ జనతా పార్టీలో చేరారు. పొత్తులో భాగంగా ఆమె రాజంపేట నుంచి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. 2024 ఎన్నికల్లో రాజమండ్రి ఎంపీ స్థానానికి పోటీ చేసి విజయం సాధించారు. మంత్రివర్గంలో చోటు దక్కించుకోవాలని భావించారు. కానీ వివిధ సమీకరణలో దక్కలేదు. ఇప్పుడు పునర్వ్యవస్థీకరణలో ఆమెకు చాన్స్ దక్కుతుందని ప్రచారం జరిగింది. ఇంతవరకు మంత్రివర్గాన్ని విస్తరించలేదు మోడీ. ఇప్పుడు అనూహ్యంగా కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో పురందేశ్వరికి ఆ శాఖ ఇస్తారని తెలుస్తోంది. అయితే పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఇస్తారా? లేకుంటే ఇప్పుడే ఇస్తారా? అన్నది తెలియాల్సి ఉంది.

## డివిజనల్ బెంచ్ కు సర్కార్..



**హైదరాబాద్ :** హైడ్రా కమిషనర్‌గా రంగనాథ్‌ను తొలగించాలని హైకోర్టు ఇచ్చిన తీర్పుపై రంగనాథ్ స్పందించారు. తాము రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగానే పనిచేస్తున్నామని, చెరువులు, ప్రభుత్వ ఆస్తులను కాపాడటమే హైడ్రా ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. హైడ్రా ఇప్పటివరకు సుమారు రూ. 1.50 లక్షల కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించి, వేల ఎకరాల భూములను వెనక్కి తీసుకుని ప్రభుత్వానికి అప్పగించిందని, ఇటీవల లోతుకుంటలో భూకబ్జా యత్నాన్ని కూడా అడ్డుకుందని తెలిపారు.ఆక్రమణల తొలగింపుతో పాటు ఇప్పటికే 6 చెరువులను పూర్తిస్థాయిలో పునరుద్ధరించామని, మరో 20 చెరువుల పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ల్యాండ్ మాఫియా కోర్టులను తప్పుదోవ పట్టిస్తోందని, తనపై ఉన్న కోర్టు ధిక్కార కేసులన్నీ భూకబ్జాదారులు వేసినవేనని ఆరోపిస్తూ, న్యాయవ్యవస్థపై తనకు పూర్తి నమ్మకం ఉందని.. ఆ కేసులన్నింటినీ చట్టపరంగానే ఎదుర్కొంటానని ఆయన అన్నారు.హైడ్రా కమిషనర్‌గా రంగనాథ్‌ను తొలగించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఇప్పుడు ప్రభుత్వం ఏం చేయబోతోందనే అంశంపైనే అందరి దృష్టి నెలకొంది. హైడ్రా కమిషనర్‌గా దాదాపు రెండేళ్ల నుంచి కొనసాగుతూ వచ్చిన రంగనాథ్ విషయంలో ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోనుందనే విషయంలో సస్పెన్స్‌గా మారింది. అయితే హైకోర్టు ఆదేశాలపై ఆచితూచి స్పందించాలని ప్రభుత్వం నభావిస్తోంది. రంగనాథ్ విషయంలో వేచి చూసే ధోరణిలో ముందుకు సాగాలని యోచిస్తోంది. తీర్పునకు సంబంధించిన ఆర్డర్ కాపీ ఆధారంగా న్యాయసలహా తీసుకోవాలని డిసైడయ్యింది.ఇక ఈ విషయాన్ని ఢిల్లీలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు ఇంటలిజెన్స్ చీఫ్. దీనిపై న్యాయసలహా తీసుకోవాలని సీఎస్‌కు సీఎం రేవంత్ ఆదేశించినట్టు తెలుస్తోంది. ఇక హైడ్రాపై నమోదైన కోర్టు ధిక్కరణ కేసులపై సీఎస్ ఆరా తీస్తున్నట్టు సమాచారం. మరోవైపు ఈ కేసులో సింగిల్ బెంచ్ తీర్పుపై డివిజన్ బెంచ్‌లో అప్పీల్‌కు వెళ్లడంపై ప్రభుత్వం సమాలోచనలు జరుపుతున్నట్టు తెలుస్తోంది.

# తెరపైకి జెన్జీ క్యాబినెట్

# అవకాశం తనకే అంటున్న అనిరుధ్ రెడ్డి

**మహబూబ్ నగర్ :** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో త్వరలో జరగనున్న మంత్రివర్గ విస్తరణ, ప్రక్షాళన ఊహాగానాలతో జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి కూడా రేసులోకి వచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై రెండున్నరేళు పూర్తవుతున్న తరుణంలో, నూతనంగా విస్తరించే క్యాబినెట్‌లో తనలాంటి యువ ఎమ్మెల్యేలకు సముచిత స్థానం కల్పించాలని ఆయన అభిప్రాయపడ్డారు. పాలనలో కొత్త ఉత్సాహాన్ని నింపేందుకు యువ రక్తానికి మంత్రివర్గంలో చోటు కల్పించాల్సిన అవసరం ఉందనే చర్చ క్షేత్రస్థాయిలో నడుస్తోందని గుర్తుచేశారు. బహుశా జెన్ జీ ఉద్యమాలు జరుగుతున్నాయి కాబట్టి.. తనను జెన్ జీ ఖాతాలో వేసుకోవాలని ఆయన చెబుతున్నట్లుగా ఉంది.ప్రజాకాంక్షలకు అనుగుణంగా నూతన మంత్రివర్గ ఏర్పాటు జరగాలని ప్రజలు ఆశిస్తున్నారని అనిరుధ్ రెడ్డి తెలిపారు. క్షేత్రస్థాయిలో నిరంతరం ప్రజలతో మమేకమవుతూ, యువత ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడే యువ నాయకులను మంత్రులుగా చూడాలని తమ నియోజకవర్గాల ప్రజలతో పాటు రాష్ట్ర యువత కోరుకుంటోందని స్పష్టం చేశారు. పాలనలో మరింత వేగం పెంచేందుకు, సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయికి సమర్థవంతంగా తీసుకెళ్లేందుకు యువ నాయకత్వం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.మంత్రివర్గ పదవుల కేటాయింపు మరియు విస్తరణ అనేది పూర్తిగా కాంగ్రెస్ అధిష్టానం, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిధిలోని అంశమని ఆయన స్పష్టం చేశారు. పార్టీ విజయం కోసం, ప్రభుత్వం బలోపేతం కోసం సీఎం రేవంత్ రెడ్డి మరియు ఏఐసీసీ నాయకత్వం ఏ నిర్ణయం తీసుకున్నా క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా, శాసనసభ్యుడిగా తాను దానికి సంపూర్ణంగా కట్టుబడి ఉంటానని తెలిపారు. అధిష్టానం ఇచ్చే ఏ బాధ్యతనైనా స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ఇప్పటికే రెడ్డిసామాజికవర్గం నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డితో మల్ రెడ్డి రంగారెడ్డి, బోధన్ సుదర్శన్ రెడ్డితో పాటు చాలా మంది రేసులో ఉన్నారు. కొత్తగా అనిరుథ్ రెడ్డి కూడా రేసులోకి వచ్చారు.పంచాయతీ ఎన్నికల్లో సొంత ఊరులోనూ పార్టీని గెలిపించలేకపోయిన అనిరుధ్ రెడ్డి.. పవన్ కల్యాణ్ పై విమర్శలు చేయడానికి.. ఆంధ్రా సెంటిమెంట్ రెచ్చగొట్టడానికి వివాదాస్పద కామెంట్లు చేయడంలో మాత్రం ఎప్పుడూ ముందుంటారు.



### 21 ఏళ్లకే పోటీ

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో సంచలనాత్మక ప్రతిపాదనతో జాతీయ స్థాయిలో సరికొత్త రాజకీయ చర్చకు తెరలేపారు. ప్రస్తుతం లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడానికి ఉన్న కనీస వయస్సు పరిమితిని 25 ఏళ్ల నుంచి 21 ఏళ్లకు తగ్గించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ నుంచి ఒక జాతీయ ఉద్యమాన్ని ప్రారంభించారు. ఆగస్టు మొదటి వారంలో తెలంగాణ శాసనసభ ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, కేంద్ర ప్రభుత్వం ఈ దిశగా రాజ్యాంగ సవరణ చేయాలని కోరుతూ ఏకగ్రీవ తీర్మానం ఆమోదిస్తామని ప్రకటించారు. 21 ఏళ్లకే చట్టసభల్లోకి అడుగుపెట్టడం ద్వారా జెన్-జీ' యువత ఐటీ, విద్యాశాఖల మంత్రులుగా, సీఎంలుగా, చివరకు ప్రధానిగా దేశాన్ని సమర్థవంతంగా నడపగలరని రేవంత్ రెడ్డి అభిప్రాయం.21 ఏళ్లకే పోటీ చేసే అవకాశం ఇవ్వడం వల్ల కలిగే అతిపెద్ద ప్రయోజనం.. చట్టసభల్లో యువతరానికి ప్రాతినిధ్యం పెరగడం. భారతదేశంలో జనాభాలో అత్యధిక శాతం ఉన్న యువత ఆకాంక్షలకు, వారి సమస్యలకు తగ్గట్లు విధాన నిర్ణయాలు రూపుదిద్దుకోవడానికి ఇది దోహదపడుతుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , స్టార్టప్‌లు, గ్రీన్ ఎనర్జీ, గిగ్ ఎకానమీ వంటి ఆధునిక అంశాలపై 21-25 ఏళ్ల యువతకు ఉన్నంత స్పష్టమైన అవగాహన, డిజిటల్ విజన్ వయోవృద్ధులైన సాంప్రదాయ రాజకీయ నాయకులకు ఉండకపోవచ్చు. అంతేకాకుండా, 18 ఏళ్లకే ఓటు హక్కు, ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హత, పెళ్లిళ్లకు చట్టబద్ధత ఉన్నప్పుడు.. తమ నియోజకవర్గాన్ని ఏలే నాయకుడిని ఎన్నుకునే అర్హత ఉన్న యువతకు నేరుగా చట్టసభల్లోకి వెళ్లే హక్కు ఎందుకు ఉండకూడదనే వాదన అత్యంత సమంజసంగా అనిపిస్తుంది.నాణేనికి మరోవైపు చూస్తే ఇందులో కొన్ని తీవ్రమైన ప్రతికూలతలు కూడా ఉన్నాయి. 21 ఏళ్ల వయస్సు అనేది శారీరకంగా, మానసికంగా ఎదుగుతున్న కాలం. చట్టసభల్లో కోట్లాది రూపాయల బడ్జెట్ నిర్ణయాలు, సంక్లిష్టమైన చట్టాల రూపకల్పన, అడ్మినిస్ట్రేటివ్ ఒత్తిడిని తట్టుకోవడానికి రాజకీయ పరిణతి , అనుభవం అత్యంత అవసరం. ఈ వయస్సులో భావోద్వేగ నిర్ణయాలు ఎక్కువయ్యే ప్రమాదం ఉంది. మరో ముఖ్యాంశమేమిటంటే.. సాధారణ కుటుంబాల నుంచి వచ్చే 21 ఏళ్ల యువతకు ఎన్నికల ఖర్చులు, ప్రచారం తట్టుకోవడం అసాధ్యం. ఫలితంగా ఈ సడలింపు వల్ల నిజమైన సామాన్య యువత కంటే వంశపారంపర్య రాజకీయాలు మచేసే బడా నాయకుల పిల్లలు, వారసులు మరింత చిన్న వయస్సులోనే సులువుగా పదవులు ఆక్రమించేందుకు ఇది ఒక రెడ్ కార్పెట్ గా మారే ప్రమాదం ఉంది.ప్రపంచ వ్యాప్తంగా చూస్తే.. బ్రిటన్ , జర్మనీ, ఆస్ట్రేలియా వంటి అనేక అభివృద్ధి చెందిన దేశాల్లో 18 లేదా 21 ఏళ్లకే పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే హక్కు ఉంది. మన దేశంలో కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి ఇప్పటికే 21 ఏళ్ల వయోపరిమితి అమల్లో ఉంది. స్థానిక సంస్థల స్థాయిలో విజయవంతమైన ఈ మోడల్‌ను చట్టసభలకు విస్తరించడం ఒక రకంగా ప్రజాస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే అడుగు. అయితే, కేవలం వయస్సు తగ్గించడమే కాకుండా.. నేరమయ రాజకీయాలకు దూరంగా ఉండేలా, యువతలో సరైన నాయకత్వ లక్షణాలు, సమాజంపై అవగాహన పెంచేలా శిక్షణ ఇచ్చే వ్యవస్థలు కూడా ఏర్పడాల్సి ఉంది. సీఎం రేవంత్ రెడ్డి విసిరిన ఈ పొలిటికల్ డిమాండ్ జాతీయ స్థాయిలో యువతను ఆకట్టుకోవడమే కాకుండా, కాంగ్రెస్ పార్టీని జెన్-జీ ప్రతినిధి గా నిలబెట్టడానికి వేసిన పక్కా స్కెచ్‌గా కనిపిస్తోంది.

# తీవ్ర వర్షాభావ పరిస్థితులతో నీటి కష్టాలు

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో భీమా నది పరిసర ప్రాంతాల్లో పరిస్థితులు దారుణంగా మారాయి. కర్ణాటక రాష్ట్రం నిర్మించిన రోడ్-కమ్-బ్యారేజీల వల్ల తెలుగు రాష్ట్రాలు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నాయి. ఒక్కో బ్యారేజీ 1.5 టీఎంసీ నీటిని నిల్వ చేస్తుందని చెబుతున్నప్పటికీ, వాస్తవానికి 3 టీఎంసీలకు పైగా నీటిని నిల్వ చేస్తున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కృష్ణా నది కూడా ఈ పరిస్థితిని అనుభవిస్తోంది, దీంతో పాలమూరు జిల్లాలో పంటలు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయి. ప్రస్తుత కరవు పరిస్థితుల్లో, సాగు మరియు తాగు నీటికి కూడా కష్టాలు తప్పవని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షాలు లేకపోవడం, పంటల సాగు ప్రశ్నార్థకంగా మారడం రైతులకు కష్టాలను తెచ్చిపెడుతోంది. తొలకరి చినుకులు పడుతున్నా, రైతులు తమ పంటలను కాపాడుకోవడానికి తీవ్రంగా కష్టపడుతున్నారు. నారాయణపేట జిల్లా తంగిడిగి వద్ద కృష్ణా మరియు భీమా నదుల సంగమం ద్వారా రాష్ట్రంలోకి నీటిని ప్రవేశపెట్టడం జరుగుతోంది. కర్ణాటక ప్రభుత్వం 7 రోడ్-కమ్-బ్యారేజీలను నిర్మించడంతో, ఈ ప్రాంతంలో నీటి నిల్వ సమస్యలు పెరిగాయి. గూడూరు, చిగనూరు, కందల్లి, యాద్గిర్, సన్నత్తి, నీలోగి, గానుగాపూర్ వంటి ప్రాంతాల్లో ఈ బ్యారేజీలు నిర్మించబడ్డాయి.ఈ బ్యారేజీల నిర్మాణం వల్ల కృష్ణా నదిపై గిరిజాపూర్, గూగల్, తింతిని బ్యారేజీల ద్వారా పెద్ద ఎత్తున నీటిని నిల్వ చేయడం జరుగుతోంది. ఈ బ్యారేజీల సామర్థ్యం 1.5 టీఎంసీగా చెబుతున్నా, వాస్తవానికి 3 టీఎంసీలకు పైగా నీటిని నిల్వ చేస్తున్నట్లు నిపుణులు చెబుతున్నారు. గతంలో ఇనుప షీట్లు ఉపయోగించి నీటిని నిల్వ చేసేవారు, ఇప్పుడు హైడ్రాలిక్ గేట్లు మరియు రబ్బర్లు ఉపయోగించి నీటిని అడ్డుకుంటున్నారు. కర్ణాటక ప్రభుత్వం నిబంధనలను ఉల్లంఘిస్తూ రోడ్-కమ్-బ్యారేజీలు నిర్మించడం, తెలుగు రాష్ట్రాలకు నష్టాన్ని కలిగిస్తోంది. ఈ పరిస్థితులు కొనసాగితే, సాగు మరియు తాగు నీటికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని పాలమూరు ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



### కనీవినీ ఎరుగని కరవు

ప్రపంచంపై ప్రకృతి తీవ్రంగా దాడి చేస్తోందని తెలంగాణ వ్యవసాయం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు. గత 150 సంవత్సరాలలో ఎన్నడూ చూడని తీవ్ర కరవు పరిస్థితులు కనిపిస్తున్నాయని తెలిపారు. పసిఫిక్ మహాసముద్రంలో ఉష్ణోగ్రతలు అనూహ్యంగా పెరగడం వల్ల దేశానికి రావాల్సిన నైరుతి రుతుపవనాల జాడ లేకుండా పోయిందని, దాంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. దీని ప్రభావం వచ్చే మార్చి, ఏప్రిల్ నెలల వరకు ఉండే అవకాశం ఉందని, రాబోయే రోజుల్లో సరైన వర్షాలు కురవవని ఐఎండీ మరియు అంతర్జాతీయ వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారని పేర్కొన్నారు.వచ్చే నెలలో కురిసే స్వల్ప వర్షాలు కేవలం మెట్ట పంటలకు మాత్రమే ఉపయోగపడతాయని, ప్రస్తుత పరిస్థితుల్లో వరి సాగు చేయడం చాలా కష్టతరమని స్పష్టం చేశారు. నీటి లభ్యత తక్కువగా ఉన్నందున రైతులు తక్కువ సమయంలో, తక్కువ నీటితో పండే పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, నూనెగింజలు వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా, రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలను మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా తీర్చిదిద్ది రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. మార్కెట్ కమిటీల పనితీరును పరిశీలించేందుకు 6 ప్రత్యేక తనిఖీ బృందాలను ఏర్పాటు చేశామని, ఇవి వారం రోజుల పాటు తనిఖీలు నిర్వహిస్తాయని తెలిపారు.

# ఇక ఫ్యామిలీ రిజిస్టర్ విధానం

**వరంగల్ :** తెలంగాణ ప్రభుత్వం త్వరలో రాష్ట్రవ్యాప్తంగా ఫ్యామిలీ రిజిస్టర్ విధానాన్ని అమలు చేయనుంది. రేషన్ కార్డు డేటా ఆధారంగా ప్రతి కుటుంబానికి ఒకే అధికారిక కుటుంబ రికార్డు రూపొందించనున్నారు. మీసేవా కేంద్రాలు, ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండగా.. 2 రోజుల్లో దినాల్లో సర్టిఫికెట్ జారీ చేసేలా సర్కార్ చర్యలు చేపడుతోంది. ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాల కోసం ఒకే కుటుంబ రికార్డును వినియోగించేలా ఈ కొత్త విధానం ఉపయోగపడనుంది.తెలంగాణలో ప్రభుత్వ సేవలను మరింత సులభతరం చేయడంతో పాటు కుటుంబ వివరాల ధ్రువీకరణను ఒకే వేదికపైకి తీసుకురావడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా త్వరలో 'ఫ్యామిలీ రిజిస్టర్' విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. ఈ విధానం అమల్లోకి వస్తే ప్రతి కుటుంబానికి ఒకే ప్రామాణిక కుటుంబ రికార్డు అందుబాటులోకి రానుంది. రేషన్ కార్డు డేటాను ప్రాతిపదికగా తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం కుటుంబ సభ్యుల వివరాలను ఒకే రిజిస్టర్‌లో నమోదు చేయనుంది.ఆ తర్వాత మీసేవా కేంద్రాలు, ఆన్‌లైన్ పోర్టల్, మొబైల్ యాప్ ద్వారా ప్రజలు ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని కల్పించనున్నారు. దరఖాస్తు చేసిన తర్వాత కేవలం రెండు పని దినాల్లోనే సర్టిఫికెట్ జారీ చేసే విధానాన్ని తీసుకురావాలని అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ కొత్త విధానం ద్వారా ప్రభుత్వ పథకాలు, ధ్రువీకరణ పత్రాలు, ఇతర పౌర సేవల కోసం పదే పదే కుటుంబ వివరాలు సమర్పించాల్సిన అవసరం తగ్గనుంది.ఒకే కుటుంబ రికార్డుతో వివిధ ప్రభుత్వ సేవలను పొందే అవకాశం కల్పించడం ద్వారా ప్రజలకు సమయం, శ్రమ ఆదా చేయడంతో పాటు సేవల్లో పారదర్శకత పెంచడమే ప్రభుత్వ లక్ష్యంగా ఉంది. ప్రస్తుతం వేర్వేరు ప్రభుత్వ సేవల కోసం వేర్వేరు ధ్రువీకరణ పత్రాలు సమర్పించాల్సి వస్తుండగా.. ఫ్యామిలీ రిజిస్టర్ అమల్లోకి వచ్చిన తర్వాత ఒకే అధికారిక కుటుంబ రికార్డు ఆధారంగా అనేక సేవలు పొందే వీలు కలగనుంది. త్వరలోనే ఈ సేవలను రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా ప్రారంభించే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.ఈ కొత్త విధానం అమలై ఫ్యామిలీ రిజిస్టర్ అందుబాటులోకి వస్తే ప్రభుత్వ పథకాలు, సర్టిఫికెట్లు, ఇతర సేవల కోసం పదే పదే కుటుంబ వివరాలు సమర్పించాల్సిన అవసరం ఉండదని అధికారులు పేర్కొంటున్నారు. ఈ ఫ్యామిలీ రిజిస్టర్‌లో కుటుంబ పెద్ద పేరుతోపాటు.. అందరు కుటుంబ సభ్యుల వివరాలు, కుటుంబ పెద్దతో వారి సంబంధం, వయసు, పుట్టిన తేదీ, కుటుంబం పూర్తి నివాస చిరునామా కూడా ఉండనున్నాయి.ఇది ఆస్తిపై ఎలాంటి చట్టపరమైన హక్కును, యాజమాన్యాన్ని కల్పించదని.. చట్టబద్ధమైన వారసత్వానికి రుజువుగా కూడా పరిగణించలేమని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. అంతేకాకుండా ఈ ఫ్యామిలీ రిజిస్టర్ ఎవరినీ సంక్షేమ పథకాలకు అర్హులుగా చేయదని స్పష్టం చేస్తున్నారు. స్థానిక తహసీల్దార్ డిజిటల్ సంతకం చేసిన ఫార్మాట్‌లో ఈ ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికేట్‌ను ప్రభుత్వం జారీ చేయనుంది.

# బిజినెస్

## జీడీపీ బాగా తగ్గొచ్చు: రాయిటర్స్ సర్వే

**మందగించిన పెట్టుబడులు, పెరుగుతున్న చమురు ధరలతో ఇబ్బందులే**




**బెంగళూరు :** దేశ ఆర్థిక వృద్ధిరేటు ఈ ఆర్థిక సంవత్సరం (2026-27) గణనీయంగా పడిపోవచ్చని రాయిటర్స్ పోల్‌లో తేలింది. గత ఆర్థిక సంవత్సరం (2025-26) భారత జీడీపీ ఆకర్షణీయంగా ఉన్నప్పటికీ.. ఈసారి మాత్రం మందగించిన పెట్టుబడులు, పెరుగుతున్న చమురు ధరలతో ఇబ్బందులు తప్పవన్న అభిప్రాయాలను మెజారిటీ ఎకనామిస్టులు వ్యక్తం చేయడం గమనార్హం. వచ్చే ఆర్థిక సంవత్సరం (2027-28) కూడా వృద్ధిరేటు ఆశించిన స్థాయిలో ఉండదని చెప్తుండటం.. ఇప్పుడు మిక్కిలి ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నది. ఓవైపు ప్రైవేట్ ఇన్వెస్ట్‌మెంట్లు క్షీణిస్తున్నాయని, మరోవైపు అమెరికా, ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధంతో అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు విజృంభిస్తున్నాయని ఎక్స్‌పర్ట్స్ గుర్తుచేస్తున్నారు. దేశీయ ఇంధన అవసరాలు దాదాపు 90 శాతం దిగుమతుల ద్వారానే తీరుతున్న నేపథ్యంలో పెరిగే క్రూడాయిల్ రేట్లు.. ఎకానమీ వృద్ధికి ప్రతిబంధకాలుగా మారుతున్నాయని చెప్తున్నారు. అదుపు తప్పుతున్న ద్రవ్యోల్బణం, మార్కెట్‌లో పడిపోతున్న డిమాండ్, దిగజారుతున్న వినియోగదారుల కొనుగోలు శక్తి.. అన్నీ ప్రతికూల సంకేతాలుగానే పేర్కొంటున్నారు. ఈ క్రమంలోనే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం దేశ జీడీపీ 6.6 శాతంగానే ఉండొచ్చని రాయిటర్స్ పోల్‌లో అంచనా. వచ్చే ఆర్థిక సంవత్సరం కూడా 6.8 శాతంగానే ఉండొచ్చని అంటున్నారు. కాగా, గత ఆర్థిక సంవత్సరం 7.7 శాతంగా ఉన్నది.

## భారీగా తగ్గిన బంగారం, వెండి ధరలు




**న్యూఢిల్లీ :** బంగారం, వెండి ధరలు ఒక్కరోజులో భారీ మార్పులు చోటు చేసుకున్నాయి. సోమవారం భారీగా పెరిగిన ధరలు ఆ మరుసటి రోజూ అంతేస్థాయిలో కిందికి పడిపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో డిమాండ్ పడిపోవడం, రూపాయి పుంజుకోవడం ధరలపై ప్రతికూల ప్రభావం చూపింది. ఫలితంగా న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల గోల్డ్ ధర రూ.2,640 తగ్గి రూ.1.47 లక్షలకు దిగొచ్చింది. అంతకుముందు రూ.1, 49,640గా ఉన్నదని ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ వెల్లడించింది. బంగారంతో పాటు వెండి ధరలు భారీగా దిగొచ్చాయి. కిలో వెండి ఏకంగా రూ.5,200 తగ్గి రూ.2,24, 800గా నమోదైంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ భారీగా పెరగడంతో మదుపర్లు తమ పెట్టుబడులను అతి విలువైన లోహాల నుంచి ఈక్విటీల వైపు మళ్లించడంతో వీటి ధరలు తగ్గుముఖం పట్టాయని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ తెలిపారు. ఔన్స్ గోల్డ్ ధర 53.40 డాలర్లు లేదా 1.31 శాతం తగ్గి 4,023.50 డాలర్లకు పరిమితమవగా, వెండి 2 శాతం దిగి 57.24 డాలర్లుగా

# జరిమానాలు రూ.7,087 కోట్లు

**కనీస నగదు నిల్వల్లేని ఖాతాదారుల నుంచి ఏడాదిలో వసూలు చేసిన ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులు**




**న్యూఢిల్లీ :** గత ఆర్థిక సంవత్సరం (2025-26) ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకులు.. కరెంట్/సేవింగ్స్ ఖాతాల్లో కనీస నగదు నిల్వల మొత్తాలను నిర్వహించని కస్టమర్ల నుంచి దాదాపు రూ.7,087 కోట్లు వసూలు చేశాయి. ఇందులో ప్రైవేట్ బ్యాంకులు రూ.4,948.71 కోట్లు, సర్కారీ బ్యాంకులు రూ.2,137.92 కోట్లు కలెక్ట్ చేసినట్టు ఓ ప్రశ్నకుగాను మంగళవారం రాజ్యసభకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖితపూర్వక సమాధానంగా తెలిపారు. దేశీయ ప్రైవేట్ రంగ బ్యాంకింగ్ దిగ్గజం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ అత్యధికంగా రూ.1,798.14 కోట్లు వసూలు చేసింది. ఆ తర్వాత యాక్సిస్ బ్యాంక్ (రూ.1,081.33 కోట్లు) ఉన్నదని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండి యా (ఆర్బీఐ) వివరాలను మంత్రి పేర్కొన్నారు. అలాగే మొత్తం 19 ప్రైవేట్ రంగ బ్యాంకులు చేసిన వసూళ్లలో హెచ్‌డీఎఫ్‌సీ, యాక్సిస్‌ల వాటానే 58 శాతంగా ఉన్నట్టు చెప్పారు. అయితే ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన ఖాతాలు సహా ఇతర బేసిక్ సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్ అకౌంట్లపై ఈ చార్జీలేవీ పడలేదని స్పష్టం చేశారు. కాగా, గడిచిన 4 ఆర్థిక సంవత్సరాల్లో బ్యాంకులు ఇలా ఖాతాల్లో కనీస నగదు నిల్వల్లేకపోతే ఖాతాదారుల నుంచి వసూలు చేసిన మొత్తాలు రూ.26, 170.37 కోట్లుగా ఉండటం గమనార్హం.

**రూ.75,000 కోట్ల మోసం**

కేంద్ర వస్తు, సేవల పన్ను (సీజీఎస్టీ) అధికారులు.. గత ఆర్థిక సంవత్సరంలో దాదాపు రూ.75,000 కోట్ల ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) మోసాన్ని గుర్తించారు. అత్యధికంగా గుజరాత్, మహారాష్ట్రల్లోనే చోటుచేసుకోవడం గమనార్హం. ఈ మేరకు సహాయ మంత్రి పంకజ్ చౌదరి రాజ్యసభకు లిఖితపూర్వకంగా సమాచారమిచ్చారు. ఐరన్ అండ్ స్టీల్, టెక్స్‌టైల్స్, ప్లాస్టిక్స్, పేపర్ ప్రొడక్ట్స్, ప్లైవుడ్, సిమెంట్, కాపర్ వంటి గూడ్స్‌తోపాటు కాంట్రాక్ట్ సర్వీస్, మ్యాన్‌పవర్ సప్లై సర్వీసెస్, రియల్ ఎస్టేట్ సర్వీసెస్ వంటి సేవల్లోనూ పన్ను ఎగవేతల్ని గుర్తించామని చెప్పుకొచ్చారు. మొత్తం 30,162 కేసులు నమోదయ్యాయని, వీటి విలువ రూ.74,782 కోట్లుగా ఉందని మంత్రి వివరించారు. గుజరాత్‌లో 12,511 కేసులు (రూ.12,633 కోట్లు), మహారాష్ట్రలో 9,629 కేసులు (18,320 కోట్లు) నమోదయ్యాయి. ఇక మొత్తంగా 2025-26లో 358 మంది అరెస్టయ్యారు.

**క్షీణించిన ఎఫ్‌డీఐలు**

గత కొన్నేండ్లుగా దేశంలోకి నికర విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ) తగ్గుతున్నాయని పంకజ్ చౌదరి లిఖితపూర్వకంగా వెల్లడించారు. 2022-23లో 27.99 బిలియన్ డాలర్లుగా ఉంటే.. 2025-26లో 6.95 బిలియన్ డాలర్లకే పరిమితమైనట్టు రాజ్యసభలో మంత్రి ప్రకటించారు. కాగా, విదేశీ మదుపర్లు తమతమ దేశాలకు పంపుతున్న నిధులు పెరుగడం, అలాగే భారత్ నుంచి పెట్టుబడులను వెనుకకు తీసుకుంటుండటమే కారణమని చెప్పారు. 2023-24లో 10.13 బిలియన్ డాలర్లుగా ఉన్న నికర ఎఫ్‌డీఐ.. 2024-25లో 960 మిలియన్ డాలర్లుగానే ఉన్నట్టు ఆర్బీఐ గణాంకాలను ఊటంకిస్తూ వివరించారు. నిజానికి గత ఆర్థిక సంవత్సరం దేశంలోకి రికార్డు స్థాయిలో 94.84 బిలియన్ డాలర్ల ఎఫ్‌డీఐలు వచ్చాయి. అయితే మళ్లీ 88 బిలియన్ డాలర్లదాకా తరలిపోయాయి.

## హెచ్‌యూఎల్ మరోసారి ధరల పోటు!




**న్యూఢిల్లీ :** హిందుస్థాన్ యునిలీవర్ (హెచ్‌యూఎల్) మరోసారి తన ఉత్పత్తుల ధరలను పెంచడానికి సిద్ధమవుతున్నది. ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో నమోదైన ద్రవ్యోల్బణంతో పోలిస్తే సెప్టెంబర్ త్రైమాసికం నాటికి ధరల సూచీ 2-5 శాతం వరకు పెరిగే అవకాశం ఉండటంతో ధరల పెంపు అనివార్యమనిపిస్తున్నదని హెచ్‌యూఎల్ సీఈవో, ఎండీ ప్రియా నాయర్ తెలిపారు. ఇప్పటికే 2026-27 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో ఉత్పత్తుల ధరలను 2-5 శాతం వరకు సవరించిన విషయం తెలిసిందే. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా చమురు ధరలు భగ్గుమన్నాయని, దీంతో సంస్థపై పడుతున్న అదనపు భారాన్ని తగ్గించుకోవడానికి ఇప్పటికే కసరత్తును ప్రారంభించినట్టు చెప్పారు. వీటికితోడు వర్షాభావ పరిస్థితులు నెలకొనడం, ఎల్ నినో ప్రభావంతో అమ్మకాలు పడిపోయే ప్రమాదం ఉన్నదని ఆమె హెచ్చరించారు.

## క్రిప్టో ఇన్వెస్టర్లకు ఊరట.. ఇక ఐటీఆర్ దాఖలు సులభం

**'ట్యాక్స్‌లిస్ట్' టూల్‌ను తెచ్చిన వజీర్‌ఎక్స్**



**న్యూఢిల్లీ :** గత కొన్నేండ్లుగా క్రిప్టో కరెన్సీల్లో మదుపు చేసేవారు క్రమేణా పెరుగుతున్నారు. అయితే ఏటా ఆదాయ పన్ను (ఐటీ) రిటర్న్ దాఖలు చేయాలంటే మాత్రం వీరికి తిప్పలు తప్పడం లేదు. ఈ క్రమంలోనే భారతీయ క్రిప్టోకరెన్సీ ఎక్స్ఛేంజ్ వజీర్‌ఎక్స్.. ఓ ఉచిత పన్ను నివేదిక సాధనాన్ని తీసుకొచ్చింది. ఐటీఆర్ దాఖలుకు గడువు తేదీ దగ్గరపడుతున్న క్రమంలో క్రిప్టో కరెన్సీల్లో పెట్టుబడులు పెట్టిన మదుపర్లకు ఊరటనిస్తూ 'ట్యాక్స్‌లిస్ట్' పేరిట ఫ్రీ క్రిప్టో ట్యాక్స్ రిపోర్టింగ్ వేదికను మంగళవారం పరిచయం చేసింది. దీంతో ఇక రకరకాల క్రిప్టో ఎక్స్ఛేంజీలలో జరిపిన లావాదేవీలకు సంబంధించి సులువుగానే ఇన్వెస్టర్లు తమ పన్ను నివేదికలను ఈ టూల్ ద్వారా అందుకోవచ్చని వజీర్‌ఎక్స్ చెప్తున్నది. ఏ ఎక్స్ఛేంజ్ నుంచైనాసరే మదుపర్లు తమ లావాదేవీల చరిత్రలను ట్యాక్స్‌లిస్ట్ ప్లాట్‌ఫామ్‌పై అప్‌లోడ్ చేసి లాభాలు, నష్టాలు, చెల్లించాల్సిన పన్ను వివరాల నివేదికలను నిమిషాల్లో పొందవచ్చని ఈ సందర్భంగా వజీర్‌ఎక్స్ తెలిపింది. క్రిప్టో ట్యాక్స్ లెక్కింపును సులభతరం చేసేలా ఈ సాధనాన్ని డిజైన్ చేశామని, ట్యాక్స్‌లిస్ట్ దానంతటదే వర్చువల్ డిజిటల్ అసెట్ (వీడీఏ) సహా అన్నింటి లాభనష్టాలను అంచనా వేసి కచ్చితమైన రిపోర్టును ఇస్తుందన్నది.

# భళా షర్మిల.. అదరహో అజయ్..

**పారా షాట్‌పుట్‌లో పసిడితో ధన్‌ఖడ్ కొత్త చరిత్ర**

**ఏపీ లిఫ్టర్ అజయ్, హర్జిందర్, హై జంపర్ సర్వేశ్‌కు రజతాలు**

**శిల్పకు కాంస్యం.. తండ్రిని మించిన కొడుకు**






గ్లాస్గో : పోలియో రాకసి రూపంలో వచ్చిన వైకల్యాన్ని.. పెండ్లి రూపంలో ఎదురైన కష్టాలను అధిగమించి క్రీడలకు రిటైర్మెంట్ ఇచ్చే 34 ఏండ్ల లేటు వయసులో కెరీర్ ఆరంభించిన ధీర వనిత షర్మిల ధన్‌ఖడ్ కామన్వెల్త్ గేమ్స్‌లో కొత్త చరిత్ర సృష్టించింది. మెగా గేమ్స్ చరిత్రలో పారా అథ్లెటిక్స్‌లో భారత్‌కు తొలి బంగారు పతకం అందించిన క్రీడాకారిణిగా రికార్డులకెక్కింది. మహిళల పారా షాట్‌పుట్‌లో షర్మిల స్వర్ణం గెలవగా.. ఇదే పోటీలో శిల్పా శైలా కాంస్యంతో మురిసింది. ఇంకోవైపు తండ్రి బాటలో పయనించిన తెలుగు వెయిట్ లిఫ్టర్ వల్లూరి అజయ్ బాబు, హై జంపర్ సర్వేశ్ కుశారే రజతాలతో మెరడంతో కామన్వెల్త్‌తో భారత పతకాల సంఖ్య పదికి చేరింది. సోమవారం అర్ధరాత్రి జరిగిన ఎఫ్57 కేటగిరీ మహిళల షాట్‌పుట్‌లో షర్మిల గుండును 9.81 మీటర్ల దూరం విసిరి గోల్డ్ సొంతం చేసుకుంది. 20 ఏండ్ల కామన్వెల్త్ పారా అథ్లెటిక్స్ చరిత్రలో భారత్‌కు ఇదే తొలి పసిడి కావడం విశేషం. శిల్ప 7.26 మీటర్ల త్రో చేసి కాంస్యం అందుకుంది. తొలుత నైజీరియాకు చెందిన యుకారియా ఇయాజీ మూడో స్థానంలో నిలిచినట్టు అధికారులు ప్రకటించారు. అయితే, భారత్ నిరసనతో నిర్వహించిన రివ్యూలో నైజీరియా అథ్లెట్ ఫౌల్ చేసినట్టు తేలడంతో శిల్పకే కాంస్యం దక్కింది. ఇక, పురుషుల హైజంప్‌లో కొద్దిలో స్వర్ణం చేజార్చుకున్న సర్వేశ్ కుశారే రజతం అందుకున్నాడు. హోరాహోరీగా సాగిన పోటీలో సర్వేశ్, జమైకా జంపర్ రొమైన్ బెక్‌ఫోర్డ్ ఇద్దరూ 2.25 మీటర్లు ఎత్తు దూకారు. కానీ, 2.28 మార్కును అధిగమించలేకపోయారు. విజేతను తేల్చేందుకు అంతకుముందు చేసిన ప్రయత్నాల్లో ఇద్దరు అథ్లెట్ల వైఫల్యాలను (కౌంట్ బ్యాక్) లెక్కించారు. ఒకేసారి విఫలమైన బెక్‌ఫోర్డ్ స్వర్ణం అందుకోగా.. రెండు ప్రయత్నాల్లో ఫెయిలైన సర్వేశ్ రజతంతో సంతృప్తి చెందాడు. అయినా కామన్వెల్త్ గేమ్స్ హైజంప్‌లో సిల్వర్ నెగ్గిన భారత అథ్లెట్‌గా రికార్డు సృష్టించాడు.

**ఒక్క కేజీ తేడాతో అజయ్‌కు గోల్డ్ మిస్**

ఆంధ్రప్రదేశ్ వెయిట్‌లిఫ్టర్ వల్లూరి అజయ్ బాబు పురుషుల 79కేజీ కేటగిరీలో సిల్వర్ నెగ్గాడు. 21 ఏండ్ల అజయ్ ఫైనల్లో మొత్తం 330 కిలోల బరువెత్తి రెండో స్థానం సాధించాడు. 145 కిలోలతో స్నాచ్‌ను ఆరంభించిన అజయ్ రెండో ప్రయత్నంలో విఫలమైనా చివరగా 149కిలోల బరువు మోసి గేమ్స్ రికార్డు సృష్టించాడు. క్లీన్ అండ్ జర్క్‌లో గోల్డ్ ఫెవరేట్‌గా బరిలోకి దిగాడు. 181 కేజీలను క్లియర్ చేసినా ఒక్క కిలో తేడాతో కొద్దిలో స్వర్ణం కోల్పోయాడు. మలేసియాకు చెందిన ఎరీ హిదాయత్ మొత్తం 331 (147o184) కేజీలతో పసిడి సొంతం చేసుకోగా.. ఇంగ్లండ్ లిఫ్టర్ క్రిస్ మర్రే (325 కేజీ) కాంస్యం అందుకున్నాడు. కాగా, మహిళల 63 కిలోల విభాగంలో నిరుపమ నిరాశపరిచింది.

**విధిరాతను ఎదిరించి.. స్వర్ణ చరిత్రను లిఖించి**

ఒకవైపు వైకల్యం.. మరోవైపు నరకం చూపించే గృహ హింస.. ఇంకోవైపు ఇద్దరు చిన్నారులతో వీధిపాలైన దయనీయ స్థితి. ఇక ఈ జీవితం ముగిసిపోయింది.. ఆత్మహత్యే శరణ్యం అని అనుకున్న అత్యంత చీకటి క్షణంలో ఆమె ఒక ఓ నిర్ణయం తీసుకుంది. 'నా జీవితానికి మరో అవకాశం ఎందుకు ఇవ్వకూడదు?' అని తన్నుకొచ్చిన ఆ ఆలోచనే ఆమె భవితవ్యాన్నే మార్చేసింది. చావు అంచున నిలబడి బతుక్కి రెండో చాన్స్ ఇచ్చిన ఆ నిర్ణయమే హర్యానాకు చెందిన 42 ఏండ్ల షర్మిల ధన్‌ఖడ్ కామన్వెల్త్ గేమ్స్ పారా అథ్లెటిక్స్‌లో పసిడి పతకం నెగ్గేలా చేసింది. హర్యానాలోని మహేందర్‌గఢ్ జిల్లా చిత్రౌలి గ్రామంలో నిరుపేద రైతు కుటుంబంలో జన్మించింది షర్మిల. తల్లి చూపులేనిది కావడంతో బాల్యం నుంచే కష్టాలు చవిచూసింది. రెండేండ్ల వయసులోనే తీవ్రమైన జ్వరం రాగా, సరైన వైద్యం అందక ఎడమ కాలు పోలియో బారిన పడింది. పదో తరగతితోనే చదువుకు స్వస్తి చెప్పిన ఆమెకు 19 ఏండ్లకే పెళ్లి చే03శారు. అదనపు కట్నం తెమ్మంటూ భర్త తీవ్రంగా వేధించేవాడు. ఇద్దరు ఆడపిల్లలకు జన్మనిచ్చిందనే కోపంతో ఓ రోజు రాత్రి 11 నుంచి 3 గంటల దాకా చితకబాది, ఇద్దరు పసిపాపలతో సహా రోడ్డుపైకి తోసేశాడు. కనీసం బస్సు చార్జీలకు కూడా డబ్బులు లేని దయనీయ స్థితిలో షర్మిల ఆత్మహత్య చేసుకోవాలని భావించినా.. పిల్లల కోసం బతకాలని నిర్ణయించుకుంది. వారి పోషణ కోసం ఇండ్లలో పనులతో పాటు సెక్యూరిటీ గార్డుగా, స్వీపర్‌గా పనిచేసింది. ఇన్ని కష్టాల నడుమ వ్యాపారవేత్త అజిత్ సింగ్ రూపంలో ఆమెకు ఓ చేయూత లభించింది. అజిత్‌తో రెండో వివాహం జరిగాక ఆమె జీవితం మలుపు తిరిగింది. షర్మిల మానసిక దృఢత్వాన్ని, పట్టుదలను గుర్తించిన అజిత్ 2020లో (34 ఏండ్ల వయసులో) ఆమెను పారా అథ్లెటిక్స్ వైపు ప్రోత్సహించాడు. సాధారణంగా క్రీడాకారులు రిటైర్మెంట్ ప్రకటించే వయసులో షర్మిల తొలిసారి చేతిలోకి షాట్‌పుట్ గుండును పట్టింది. కోచ్‌లు టెక్ చంద్, దేవేంద్ర పర్యవేక్షణలో కఠిన సాధన చేసింది. ఆమె శిక్షణ, డైట్ ఖర్చుల కోసం కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు తట్టుకుంటూ 2023లో తమ సొంతింటిని కూడా అమ్మేసి అద్దె ఇంట్లోకి మారింది. 2022 కామన్వెల్త్ గేమ్స్, 2023 ఆసియా పారా గేమ్స్‌లో నాలుగో స్థానంతో తృటిలో పతకాలు చేజారినా షర్మిల వెనకడుగు వేయలేదు. పట్టువదలకుండా శ్రమించి, గ్లాస్గో వేదికగా తన కెరీర్‌లోనే అత్యుత్తమ ప్రదర్శనతో స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. కష్టాలు వచ్చినా జీవితం అక్కడితో ముగిసిపోదని షర్మిల ఈ విజయంతో నిరూపించింది. విధిరాతను ఎదిరిస్తూ.. జీవితానికి రెండో అవకాశం ఇస్తే ఎలాంటి అద్భుతాలు సృష్టించవచ్చో ప్రపంచానికి చాటిచెప్పింది.

**తండ్రిని మించిన కొడుకు**

భారత్ ఆతిథ్యం ఇచ్చిన 2010 ఢిల్లీ కామన్వెల్త్ గేమ్స్‌లో ఏపీ లిఫ్టర్ శ్రీనివాసరావు 56 కేజీల విభాగంలో కాంస్య పతకం గెలవగా.. 16 ఏండ్ల తర్వాత అతని కొడుకు అజయ్ బాబు మరో అడుగు ముందుకు వేసి రజత పతకంతో తండ్రిని మించిన తనయుడు అనిపించుకున్నాడు. ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం జిల్లా కొండవెలగాడ గ్రామానికి చెందిన అజయ్‌కు ఆరేండ్ల వయసు ఉన్నప్పుడు శ్రీనివాసరావు కామన్వెల్త్ గేమ్స్‌లో కాంస్యం గెలిచాడు. ఆ రోజు ఊరంతా తమ ఇంట్లో టీవీకి అతుక్కుపోయి సంబరాలు చేసుకోవడం, ఆ పతకం తమ కుటుంబ ఆర్థిక కష్టాలను తీర్చడం అజయ్ చిన్నతనంలోనే చూశాడు. తండ్రి బాటలోనే క్రీడాకారుడిగా ప్రయణం ప్రారంభించాడు. శ్రీనివాసరావు స్వయంగా కొడుకుకు శిక్షణ ఇచ్చి వెయిట్‌లిఫ్టింగ్ మెళకువలు నేర్పించాడు. ఆరంభంలో తీవ్ర ఒత్తిడికి గురై జాతీయ టోర్నీల్లో విఫలమైనా.. 2024లో మోచేతి గాయంతో ఆటకు దూరమైనా తండ్రి అందించిన మనోధైర్యంతో అజయ్ మళ్లీ పుంజుకున్నాడు. గతేడాది కామన్వెల్త్ చాంపియన్‌షిప్‌లో 335 కేజీలు ఎత్తి స్వర్ణం సాధించి సత్తా చాటాడు. ఇప్పుడు కామన్వెల్త్ గేమ్స్ రజతంతో మరో మెట్టుఎక్కాడు.

# స్పోర్ట్స్

## 5 ఓవర్లు మెయిడిన్లు వికెట్లు

**విండీస్ బౌలర్ గ్రీవ్స్ రికార్డు ప్రదర్శనకు పాక్ కుదేలు**



**ట్రినిడాడ్ :** స్వదేశంలో పాకిస్థాన్‌తో జరుగుతున్న తొలి టెస్టులో వెస్టిండీస్ పేసర్ జస్టిన్ గ్రీవ్స్ (5/27)రికార్డు ప్రదర్శనతో ప్రత్యర్థి బ్యాటింగ్ లైనప్‌ను గజగజ వణికించాడు. వరుసగా ఐదు ఓవర్లలో ఒక్క పరుగూ ఇవ్వకుండా 5 వికెట్లు పడగొట్టి పాక్ వెన్నువిరిచాడు. గ్రీవ్స్ పేస్ మ్యాజిక్‌తో తొలి ఇన్నింగ్స్ ఒక దశలో 62.5 ఓవర్లకు 244/3తో ఉన్న పాక్.. ఏడు ఓవర్ల వ్యవధిలోనే ఆరు వికెట్లు కోల్పోయి 267/9తో నిలిచింది. 64వ ఓవర్లో బంతినందుకున్న గ్రీవ్స్.. మొదట షాన్ మసూద్ (109)ను ఔట్ చేసి పాక్ పతనానికి శ్రీకారం చుట్టాడు. ఆ తర్వాత వరుస ఓవర్లలో అలి ఉస్మాన్, జమాల్, రిజ్వాన్, అబ్బాస్‌ను ఔట్ చేసి తన కెరీర్‌లో తొలిసారి ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడు. టెస్టు క్రికెట్ చరిత్రలో వరుసగా ఐదు ఓవర్లలో ఒక్క పరుగూ ఇవ్వకుండా ఐదు వికెట్లు తీసిన తొలి బౌలర్‌గా రికార్డులకెక్కాడు.

## సోనమ్ జోడీకి కాంస్యం



**హాంగ్జౌ :** ఐఎస్ఎస్ఎఫ్ వరల్డ్‌కప్‌లో భారత షూటర్ల పతక జోరు కొనసాగుతున్నది. 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో భారత జోడీ సోనమ్-హిమాన్షు కాంస్యం గెలిచింది. ఫైనల్‌లో భారత జంట 441.2 పాయింట్లు సాధించగా చైనాకు స్వర్ణం, రజతం దక్కాయి. ఈ టోర్నీలో ఇప్పటిదాకా భారత్ ఒక స్వర్ణం, ఒక రజతంతో పాటు రెండు కాంస్యాలతో నాలుగు పతకాలు సాధించి పట్టికలో మూడో స్థానంలో ఉంది.



# సిత్తరాల నవ్వు.. సిలకల్లే నువ్వు..

తిరువీర్, ఫరియా అబ్దుల్లా జంటగా నటిస్తున్న తాజా చిత్రం 'భగవంతుడు'. జి.జి.విహారి దర్శకుడు. రవి పనస ఫిల్మ్ కార్పొరేషన్ పతాకంపై రవి పనస ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రొమాంటిక్ పీరియడ్ పొలిటికల్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకురానుంది. ఇటీవలే ఈ చిత్రం నుంచి రెండో పాట 'సిత్తరాల నవ్వు' విడుదలైంది. కృష్ణప్రసాద్ స్వరపరచిన ఈ పాటకు జి.జి.విహారి సాహిత్యాన్ని అందించారు. జావెద్ అలీ ఆలపించారు. 'సిత్తరాల నవ్వు..అరే సిలకల్లే నువ్వు, చేమంతి పువ్వు, నీలాల కళ్లు..' అంటూ కథానాయిక అందాన్ని వర్ణిస్తూ ఈ పాట సాగింది. పల్లెటూరి నేపథ్యంలో విజువల్స్ ఆకట్టుకునేలా ఉన్నాయి. ఈ చిత్రానికి సంగీతం: కె.పి, కథ, దర్శకత్వం: జి.జి.విహారి.


# చిట్టి చేతులతో అయ్యో రామా..



దుల్కర్ సల్మాన్ మలయాళంలో పెద్ద స్టార్. అలాగే తెలుగు ప్రేక్షకులకూ అభిమాన నటుడు. దుల్కర్ తెలుగులో నేరుగా చేసిన మహానటి, సీతారామం, లక్కీభాస్కర్ చిత్రాలు వసూళ్ల పరంగా వందకోట్ల మార్కును దాటాయి. ఇప్పుడున్న ఏ పరభాషా నటుడికీ దక్కని రికార్డ్ ఇది. ప్రస్తుతం ఆయన తెలుగులో 'ఆకాశంలో ఒక తార' అనే సినిమా చేస్తున్నారు. శ్రుతిహాసన్, సాత్విక వీరవల్లి కథానాయికలు. పవన్ సాదినేని దర్శకుడు. సందీప్ గుణ్ణం, రమ్య గుణ్ణం నిర్మాతలు. మంగళవారం దుల్కర్ సల్మాన్ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా నుంచి తొలిపాటను మేకర్స్ విడుదల చేశారు. 'చిట్టి చిట్టి చీమ.. చిట్టి చేతుల్తో అయ్యో రామా.. వంద టన్నుల చెక్కెర మోస్తుందమ్మా..' అంటూ సాగే ఈ పాటను శ్రీమణి రాయగా, జీవీ ప్రకాశ్‌కుమార్ స్వరపరిచారు. రమ్య బెహరా ఆలపించారు. కథలోని సారాంశాన్ని ఈ పాట సాహిత్యంలో మిళితం చేసి రాసినట్టుగా హీరోయిన్ కోణంలో ఈపాట సాగింది. నక్షత్రాలను తాకాలని కలలు కనే ఓ అమ్మాయి కలను, ఆమె పక్కనే నిలబడి నిశ్శబ్దంగా అండగా నిలిచే అబ్బాయి ప్రేమను ఈ పాట ప్రతిబింబిస్తున్నది. సంప్రదాయ ప్రేమకథలకు భిన్నంగా, ఒక ప్రత్యేకమైన బంధాలను ఆవిష్కరిస్తూ ఈ పాట సాగింది. స్వప్న సినిమా, గీతా ఆర్ట్స్ ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నాయి.

# ఆరు నెలలు నాతో మాట్లాడలేదు

'లెనిన్'తో ఎట్టకేలకు హిట్ ట్రాక్ ఎక్కేసింది పూణే పూబోణి భాగ్యశ్రీ బోర్సే. ప్రస్తుతం 'లెనిన్' సక్సెస్‌ని ఎంజాయ్ చేస్తూ, మరోవైపు తమిళంలో శివకార్తికేయన్ సరసన 'సియోన్' చిత్రంలో నటిస్తూ బిజీగా ఉన్నది ఈ అందాలభామ. తాజాగా ఓ కళాశాల విద్యార్థులతో టాక్ షోలో ముచ్చటించిన భాగ్యశ్రీ.. తన సినీ ప్రయాణానికి సంబంధించిన ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నది. 'నాకు నటనంటే ఇష్టం. నటిని కావడం నా గోల్. కెరీర్ విషయంలో మన నిర్ణయాన్ని మన మనస్సాక్షి అంగీకరించినప్పుడు, ఇక ఏ విషయంలోనూ రాజీ పడాల్సిన అవసరం లేదు. ఒకవేళ రాజీ పడాల్సివస్తే, మనకు మనమే పశ్చాత్తాప పడాల్సి వస్తుంది. అందుకే నా నిర్ణయాన్ని నేరుగా అమ్మకు ఫోన్ చేసి చెప్పాను. 'వద్దు' అనింది. నాన్నకు ఫోన్ చేస్తే 'అమ్మ వద్దన్న పని ఎలా చేస్తావ్?' అని ప్రశ్నించారు. అక్క అయినా మద్దతుగా నిలుస్తుందనుకుంటే.. 'అమ్మ నాన్న వద్దంటున్నారు కదా?' అనేసింది. ఇలా అంతా 'నో' చెప్పేశారు. కానీ నేను మాత్రం వెనక్కి తగ్గలేదు. ఆడిషన్స్‌కి వెళ్లిపోయా. దీంతో ఇంట్లో వాతావరణం వేడెక్కింది. మా అమ్మ ఆరు నెలలు నాతో మాట్లాడ్లేదు. నన్ను వాట్సాప్‌లో కూడా బ్లాక్ చేసింది. ఇప్పుడు ఈ విషయాన్ని నవ్వుతూ చెబుతున్నాను కానీ.. అప్పుడు మాత్రం చాలా బాధపడ్డా' అంటూ తన కెరీర్ తొలినాళ్లను గుర్తుచేసుకున్నది భాగ్యశ్రీ బోర్సే.






# సిరీస్ చూసి చిరంజీవి మెచ్చుకున్నారు

శ్రీకాంత్ ప్రధాన పాత్ర పోషించిన వెబ్ సిరీస్ 'అబ్జెక్షన్ మై లార్డ్'. 'నోటరీ పరశురాం' అనేది ఉపశీర్షిక. అనన్యశర్మ, ముఖేష్‌రుషి, స్నేహాల్, సమీర్ కీలక పాత్రధారులు. సంతోష్ అయ్యప్పన్ దర్శకుడు. రాజ్‌కుమార్ ఆకెళ్ల నిర్మాత. 7 ఎపిసోడ్స్‌తో ఎమోషనల్ కోర్ట్ రూమ్ డ్రామాగా రూపొందిన ఈ సిరీస్ ఈ నెల 31 నుంచి ఓటీటీ ప్లాట్‌ఫామ్ జీ5లో స్ట్రీమింగ్ కానున్నది. తాజాగా హైదరాబాద్‌లో ఈ సిరీస్ ప్రివ్యూ ఈవెంట్‌ని నిర్వహించారు. 'దర్శకుడు క్లారిటీతో ఈ సిరీస్ తెరకెక్కించారు. ఇందులో నాకు మంచి పాత్ర దొరికింది. టోటల్ అవుట్‌పుట్ చూశాక ఫిదా అయ్యాం. ప్రతి పాత్రలోనూ మంచి ఎలివేషన్ ఉంటుంది. చిరంజీవి ఈ సిరీస్ చూసి బావుందని మెచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు మా టీమ్ తరపున ధన్యవాదాలు తెలుపుతున్నాను' అని నటుడు శ్రీకాంత్ అన్నారు. దర్శకుడు సంతోష్ అయ్యప్పన్ మాట్లాడుతూ 'కేవలం 19రోజుల్లో ఈ సిరీస్ షూటింగ్ పూర్తి చేశాం. టీమ్ అంతా సహకరించడం వల్లే ఇది సాధ్యమైంది. ఈ సిరీస్ సూపర్ సక్సెస్ అవుతుంది' అని నమ్మకం వెలిబుచ్చారు. ఇంకా నిర్మాత రాజ్‌కుమార్ ఆకెళ్ల, నటులు ముఖేష్ రిషి, అనన్యశర్మ, సమీర్, నారాయణ హరిచంద్ర, జెమినీ సురేశ్ కూడా మాట్లాడారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967